# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | ఆదివారం | 27-04-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:55 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## తిరుమలలో చిరుత సంచారం...

ఇటీవల తిరుమలలో చిరుతల సంచారం ఎక్కువైంది. రెండు వారాల కిందట కూడా చిరుత సంచరిస్తున్నట్లుగా వార్తలు వచ్చాయి. దీంతో అలిపిరి నుంచి తిరుమలకు కాలినడకన వచ్చే శ్రీవారి భక్తులు భయభ్రాంతులకు గురయ్యారు. ఈ క్రమంలో భక్తుల రక్షణ కోసం టీటీడీ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టారు.



## కశ్మీర్‌లో ఉగ్రవాద స్థావరం
# బట్టబయలు..

- కశ్మీర్ కుప్వారా జిల్లాలో ఉగ్రవాద స్థావరం ధ్వంసం
- సెడోరి నాలా అటవీ ప్రాంతంలో భద్రతా బలగాల ఆపరేషన్
- స్థావరం నుంచి భారీగా ఆయుధాలు, మందుగుండు స్వాధీనం
- శాంతి భద్రతలకు విఘాతం కలిగించే కుట్ర భగ్నం

కశ్మీర్ లోయలో ఉగ్రవాద కార్యకలాపాలపై భద్రతా బలగాలు ఉక్కుపాదం మోపుతున్నాయి. తాజాగా, ఉత్తర కశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో ఒక రహస్య ఉగ్రవాద స్థావరాన్ని గుర్తించి, దానిని ధ్వంసం చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఆపరేషన్‌లో పెద్ద ఎత్తున ఆయుధాలు, మందుగుండు సామగ్రిని కూడా స్వాధీనం చేసుకున్నారు.కుప్వారా జిల్లా పరిధిలోని సెడోరి నాలా అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు, స్థానిక పోలీసులు సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ ప్రాంతంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు కొందరు ఉగ్రవాదులు కుట్ర పన్నుతున్నారని నిఘా వర్గాలు హెచ్చరించాయి.దీంతో అప్రమత్తమైన బలగాలు నిర్దిష్ట ప్రాంతాన్ని చుట్టుముట్టి క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాయి. ఈ క్రమంలోనే ఉగ్రవాదులు వినియోగిస్తున్న రహస్య స్థావరం బయటపడింది. వెంటనే బలగాలు ఆ స్థావరాన్ని పూర్తిగా ధ్వంసం చేశాయి. అక్కడి నుంచి భారీ మొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రి, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.

## మహిళా సాధికారతకు ప్రాధాన్యం, కోటీశ్వరులుగా
# తీర్చిదిద్దే లక్ష్యం

- తులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్, పంటల బీమా అమలు
- యువతకు నైపుణ్య శిక్షణ, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగాలు
- విద్య, వైద్యం, ఉపాధి కల్పనకు అత్యధిక ప్రాధాన్యత
- తెలంగాణ ప్రగతిపై సీఎం రేవంత్ ప్రసంగం




హైదరాబాద్,ఏప్రిల్26,(నిజం చెపుతాం) భారత్ సమ్మిట్ వేదికగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ ప్రభుత్వ ప్రాధాన్యతలు, చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలపై కీలక ప్రసంగం చేశారు. తమ ప్రభుత్వానికి రైతులు, మహిళలు, యువత అత్యంత ముఖ్యమైన భాగస్వాములని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపాలన్నదే తమ లక్ష్యమని, 'తెలంగాణ రైజింగ్' పేరిట రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని తెలిపారురైతులు, యువతకు అండగా..తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవసాయానికి పెద్దపీట వేసిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రైతులకు కనీస మద్దతు ధరతో పాటు, వరి క్వింటాల్‌కు అదనంగా రూ.500 బోనస్ అందిస్తున్నామని, దీనివల్ల రైతులు లాభాలు ఆర్జిస్తున్నారని చెప్పారు. రైతు బీమాతో పాటు పంటల బీమా ద్వారా కూడా కర్షకులకు భరోసా కల్పిస్తున్నామన్నారు. యువత విద్య, ఉపాధి అవకాశాలపై ప్రత్యేక దృష్టి సారించామని, నైపుణ్యాలు లేని యువత కోసం 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'ని ప్రారంభించామని తెలిపారు. తాము బాధ్యతలు స్వీకరించిన తొలి ఏడాదిలోనే 60,000 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని, స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు ఐదు లక్షల మంది యువతకు లబ్ధి చేకూరేలా 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ప్రారంభించామని వివరించారు.తెలంగాణ సంస్కృతిలో మహిళలకు సమానత్వం, గౌరవం ఇస్తామని సీఎం ఉద్ఘాటించారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో పురుషులతో సమానంగా మహిళలు పోరాడారని గుర్తుచేశారు. తమ ప్రభుత్వానికి మహిళలు అత్యంత ముఖ్యమని, రాష్ట్రంలో 67 లక్షల మంది సభ్యులతో మహిళా స్వయం సహాయక సంఘాలు బలంగా ఉన్నాయని తెలిపారు. కోటి మంది మహిళలను విజయవంతమైన వ్యాపారవేత్తలుగా, కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలన్నదే తమ లక్ష్యమని వివరించారు. సౌర విద్యుత్ ప్లాంట్లు, ఎలక్ట్రిక్ ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకుల యాజమాన్యాన్ని మహిళలకు అప్పగించామని, ప్రీమియం రిటైల్ అవుట్‌లెట్లలో వారికి దుకాణాలు కేటాయించామని చెప్పారు.



## ప్రజల భద్రత కోసం నోడల్
# ఏజెన్సీ ఏర్పాటు...

- విద్యుత్ లోపాల వల్లే అధిక అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయని వెల్లడి
- అన్ని రకాల భవనాల్లో భద్రతా తనిఖీలు జరగాలని సూచన
- వివిధ భద్రతా విభాగాల మధ్య సమన్వయం పెరగాలని అభిప్రాయం

హైదరాబాద్,ఏప్రిల్26,(నిజం చెపుతాం) హైదరాబాద్ ప్రజల భద్రతకు అత్యంత ప్రాధానమివ్వాలని, ముఖ్యంగా భవనాల్లో విద్యుత్ భద్రతను పర్యవేక్షించడానికి ఒక ప్రత్యేక నోడల్ ఏజెన్సీని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని హైదరాబాద్ కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని హైడ్రా కార్యాలయంలో 'భవనాల్లో విద్యుత్ భద్రత' అనే అంశంపై జరిగిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ప్రమాదాల నివారణకు సంబంధించి విద్యుత్, అగ్నిమాపక, పరిశ్రమల వంటి వివిధ ప్రభుత్వ విభాగాలు వేర్వేరుగా కాకుండా, ఒకే వేదికపైకి వచ్చి సమన్వయంతో పనిచేయాల్సిన ఆవశ్యకతను రంగనాథ్ నొక్కిచెప్పారు. తరచుగా సంభవిస్తున్న అగ్ని ప్రమాదాలకు ప్రధాన కారణం విద్యుత్ వినియోగంలో లోపాలేనని ఆయన గణాంకాలతో సహా వివరించారు. ఇలాంటి దుర్ఘటనలను అరికట్టాలంటే, విద్యుత్ భద్రతా ప్రమాణాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు, కఠినమైన నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.

## ప్రజల సమస్యలను లోతుగా
# ఆలకించడం చాలా ముఖ్యం

- భారత్ జోడో యాత్రలో సరిగ్గా వినడం నేర్చుకున్నట్లు రాహుల్ వెల్లడి
- ప్రజల సమస్యలను లోతుగా ఆలకించడం చాలా ముఖ్యమని గ్రహింపు
- రాజకీయాల్లో 'ప్రేమ', 'ఆప్యాయత' వ్యక్తం చేయడం ప్రారంభించినట్లు వెల్లడి
- ఈ మార్పు ప్రజలతో తన అనుబంధాన్ని సులభతరం చేసిందని వ్యాఖ్య
- కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ,ఏప్రిల్26,(నిజం చెపుతాం) కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇటీవల తాను చేపట్టిన సుదీర్ఘ పాదయాత్ర ద్వారా నేర్చుకున్న కీలక పాఠాలను పంచుకున్నారు. తాను రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రజల మాటలు వినడం కంటే మాట్లాడటానికే ప్రాధాన్యత ఇచ్చానని, కానీ యాత్ర సమయంలో అసలైన 'వినడం' అంటే ఏమిటో నేర్చుకున్నానని ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. యాత్రలో ప్రజలతో మమేకమైనప్పుడు, వారి సమస్యలను, భావాలను లోతుగా అర్థం చేసుకునే ప్రయత్నం చేశానని తెలిపారు.యాత్ర ప్రారంభంలో తన మనసులో సంభాషణలు కొనసాగుతూ ఉండేవని, కానీ క్రమేణా పూర్తిగా నిశ్శబ్దంగా మారి ఎదుటివారు చెప్పేది మాత్రమే వినడం అలవాటైందని రాహుల్ వివరించారు. ఈ క్రమంలో ఒక మహిళ తనను కలిసి, తన భర్త తనను కొడుతున్నాడని, ఆ విషయం తాను తెలుసుకోవాలన్నదే ఆమె ఉద్దేశమని చెప్పిన సంఘటనను గుర్తు చేసుకున్నారు. ఆమె బాధను విన్న తర్వాత, ఆమెలో భయం పోయి ప్రశాంతత కనిపించిందని, కేవలం వినడం ద్వారానే ఎంతో మార్పు తీసుకురావచ్చని గ్రహించానని అన్నారు. ప్రజలు చెప్పేది వినడం అనేది ఎంతో ముఖ్యమని, తాము తీసుకోగల చర్యల కన్నా ఇది శక్తివంతమైనదని తాను భావిస్తున్నట్లు తెలిపారు.ప్రతిపక్షాలు ప్రజల మాటలను వినడానికి సిద్ధంగా లేవని, వారికి అన్ని సమాధానాలు ముందే తెలుసని భావిస్తారని రాహుల్ విమర్శించారు. ఆధునిక కమ్యూనికేషన్ సాధనాలు ఎన్ని ఉన్నా, రాజకీయ నాయకులుగా ప్రజల గొంతును లోతుగా వినడంలో విఫలమవుతున్నామని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ఖాళీని తాము భర్తీ చేయగలమని ఆశాభావం వ్యక్తం చేశారు.అంతేకాకుండా, 2004 నుంచి రాజకీయాల్లో ఉన్నప్పటికీ, ప్రజల పట్ల 'ప్రేమ', 'ఆప్యాయత' వంటి పదాలను తాను ఎప్పుడూ బహిరంగంగా వ్యక్తం చేయలేదని రాహుల్ అంగీకరించారు. యాత్రలో ఈ పదాలను ఉపయోగించడం ప్రారంభించాక, ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వచ్చిందని, వారు కూడా తన పట్ల ప్రేమను వ్యక్తం చేయడం మొదలుపెట్టారని అన్నారు. విధానాలు, భవిష్యత్తు ప్రణాళికల ద్వారా కాకుండా, ప్రేమ, ఆప్యాయతల ద్వారా ప్రజలతో నేరుగా, తక్షణమే కనెక్ట్ అవ్వడం సాధ్యమని తాను నమ్ముతున్నట్లు తెలిపారు. 'ద్వేషం బజారులో ప్రేమ దుకాణం' (నఫ్రత్ కే బజార్ మే మొహబ్బత్ కీ దుకాన్) అనే నినాదం వెనుక ఉన్న ఉద్దేశ్యం కూడా ఇదేనని, ఎంత ద్వేషం ప్రచారం చేసినా, దానికి ప్రేమ, ఆప్యాయతలతోనే అత్యంత శక్తివంతంగా బదులివ్వగలమని ఆయన స్పష్టం చేశారు. ఈ మార్పు తన రాజకీయాలను, ప్రజలతో తన సంబంధాన్ని సులభతరం చేసిందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

# జీవీఎంసీ డిప్యూటీ మేయర్‌పై నెగ్గిన అవిశ్వాసం

- జీవీఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీధర్‌పై కూటమి ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం విజయం
- 74 మంది సభ్యుల మద్దతుతో తీర్మానం నెగ్గినట్లు కార్పొరేటర్ల వెల్లడి
- శ్రీధర్ అవినీతి, అరాచకాలకు పాల్పడ్డారని కూటమి కార్పొరేటర్ల ఆరోపణ!
- నాలుగేళ్లుగా కనీస వసతులు (వీధి దీపాలు, నీళ్లు) కల్పించలేదని విమర్శ
- విశాఖను అభివృద్ధి పథంలో నడిపిస్తామని కూటమి సభ్యుల ధీమా



విశాఖ నగరపాలక సంస్థ (జీవీఎంసీ)లో రాజకీయ పరిణామాలు వేగంగా మారాయి. డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్‌పై కూటమి (టీడీపీ-జనసేన-బీజేపీ) కార్పొరేటర్లు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం విజయవంతమైంది.


ఈ పరిణామంతో కూటమి సభ్యులు సంబరాలు చేసుకున్నారు. డిప్యూటీ మేయర్ శ్రీధర్ అవినీతి, అరాచక పాలనకు చరమగీతం పాడామని వారు వ్యాఖ్యానించారు.అవిశ్వాస తీర్మానం నెగ్గిన అనంతరం కూటమి కార్పొరేటర్లు మీడియాతో మాట్లాడారు. గత నాలుగేళ్ల వైసీపీ పాలనలో విశాఖ నగరంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ఆరోపించారు. కనీసం వీధి దీపాలు వెలిగించలేని, తాగునీటి సమస్యలు పరిష్కరించలేని దుస్థితి నెలకొందని విమర్శించారు. తమ అవిశ్వాస తీర్మానానికి 74 మంది సభ్యులు మద్దతు తెలిపారని, ఇది విశాఖ ప్రజల విజయమని అన్నారు. కొందరు వైసీపీ కార్పొరేటర్లు కూడా తమకు న్యాయం జరగలేదనే భావనతో, అభివృద్ధి కాంక్షించి అవిశ్వాసానికి మద్దతు పలికారన్నారు.

## పాక్ వెన్నులో వణుకు
# పుట్టేలా చర్యలు..



పహల్గామ్ ఘటనకు ప్రతీకారంగా దాయాది పాకిస్థాన్ వెన్నులో వణుకు పుట్టేలా భారత్ చర్యలు ఉంటాయని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. ఎంసీహెచ్ఆర్‌డీలో నిర్వహించిన రోజ్‌గార్ మేళాలో ఆయన పాల్గొన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన వంద మందికి నియామక పత్రాలు అందజేశారు.ఆ తర్వాత మంత్రి మాట్లాడుతూ... పహల్గామ్ పాశవిక దాడి ఉగ్రవాదుల రాక్షసత్వానికి పరాకాష్ఠ అని అన్నారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నట్లు పాక్ రక్షణమంత్రి అంగీకరించారని గుర్తుచేశారు. కానీ, తుపాకీ పట్టినోడు ఆ తుపాకీకే బలవుతాడని అన్నారు. ఈ విపత్కర పరిస్థితుల్లో ప్రధాని నరేంద్ర మోదీ తీసుకునే కఠిన నిర్ణయాలకు అందరూ అండగా నిలివాలని బండి సంజయ్ పిలుపునిచ్చారు.

## కర్రెగుట్టల్లో భారీ
# ఎన్‌కౌంటర్..



తెలంగాణ–చత్తీస్‌గఢ్ సరిహద్దులోని బీజాపూర్ జిల్లా ధర్మ తాళ్లగుడెం పరిధిలోని కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఇందులో 38 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం. గతవారం రోజులుగా కర్రెగుట్టలే లక్ష్యంగా భద్రతా దళాలు ఆపరేషన్ కగార్ చేపట్టిన విషయం తెలిసిందే. సుమారు 5,500 మందితో డీఆర్‌జీ బస్తర్ ఫైటర్ కోబ్రా, సీఆర్‌పీఎఫ్, ఎస్‌టీఎఫ్ సైనికులు భారీ కూంబింగ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో ఈరోజు జరిగిన ఎదురు కాల్పుల్లో సుమారు 38 మంది నక్సలైట్లు మృతిచెందినట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య ఇంకా భారీగా పెరిగే అవకాశం ఉందని సమాచారం. కానీ, మావోల మృతిపై ఇప్పటివరకు అధికారులు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

# పేదల ఇళ్లను కూల్చిన వారిపై చర్యలు చేపట్టాలి

## - ఆ 9 ఇళ్లను కూల్చడం వెనుక మర్మం చెప్పాలని ధర్నా




కాకినాడ జిల్లా పెదపూడి మండలం దోమడ నిజం రామరాజు ఏప్రిల్ 26:-: కాకినాడ జిల్లాలోని పెదపూడి మండలం దోమాడ గ్రామం చెరువుగట్టు ఎదురుగా ప్రభుత్వ భూమిలో నివాసులు ఏర్పాటు చేసుకొని గత 60 ఏళ్లుగా ఉంటున్న పేదల ఇళ్లను కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని అలాగే ఆ ప్రభుత్వ భూములో 9 ఇళ్లకు చెందిన కుటుంబాల వారిని అత్యవసరంగా తొలగించడం వెనుక ఎవరు ప్రయోజనాలు దాగి ఉన్నాయో ఆ మర్మాన్ని బహిర్గతం చేయాలని మాల మహానాడు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం తొమ్మిదిళ్లు కూల్చి వేతకు గురైె నిరాశ్రయులైన కుటుంబంలకు చెందిన వారితో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ నాయకులు మాట్లాడుతూ దోమాడ గ్రామంలో గత 60 ఏళ్లుగా అన్ని హక్కులతో ఇల్లు నిర్మించుకుని నివాసం ఉంటున్న వారిపై ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి కోసం మండల తహశీల్దార్, ఆర్అండ్బి జెఈ, దోమాడ గ్రామ కార్యదర్శి, పోలీసులు కలిసి బలవంతంగా ఖాళీ చేయించారన్నారు. ఈ ఇండ్లకు వెనకాల వ్యవసాయ భూమిని తుమ్మల గోవిందరాజులు అనే ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి వ్యవసాయ భూమిని కొనుగోలు చేసి లేఔట్ చేశారన్నారు. అతని కోసం ప్రభుత్వ వ్యవస్థ అంతా కలిసి ఈనెల 23వ తేదీన తెల్లవారుజామున వారిని బలవంతంగా ఖాళీ చేయించారన్నారు. తక్షణమే అధికారులపై కేసు నమోదు చేయాలని, ఈ ఘటనపై మెజిస్టీరియల్ విచారణ జరిపించాలన్నారు. ఎస్సీ గృహాలను కూల్చివేసిన రియల్ ఎస్టేట్ గోల్డెన్ సిటీ వ్యాపారి గోవిందరాజులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వారి డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం పత్రంను అందించారు. ఈ ధర్నాలో బాధితులతో పాటు నాయకులు జి ఆదినారాయణ, సిద్ధాంతుల కొండబాబు, టి చంగల్ రావు ఏనుగుపల్లి కృష్ణ, జె వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మే డే స్ఫూర్తితో కార్మికుల చట్టాల రక్షణకై పోరాటలు నిర్వహించాలి...

ఆదోని ఏప్రిల్ 25 (నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్) వెట్టిచాకిరి, 8గంటల పని విధానంపై పోరాడిన అమరుల త్యాగ ఫలితంతో సాధించుకున్న మేడే స్ఫూర్తితో ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక కర్షక విధానాలపై పోరాటాలను నిర్వహిద్దామని స్థానిక సిఐటియు అధ్యక్షులు తిప్పన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు పి. ఈరన్నలు అన్నారు. కార్యదర్శి పి ఎస్ గోపాల్, సహాయ కార్యదర్శి డి లక్ష్మన్న మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే ఉత్సవాలను కార్మిక వర్గం జయప్రదం చేయాలని కోరారు మే డే స్ఫూర్తితో కార్మిక హక్కుల పైన చట్టాల పైన దాడి చేస్తున్న కార్పొరేట్ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలని ఐక్య పోరాటాలు సమస్యలకు పరిష్కార మార్గమని వారు పిలుపునిచ్చారు పోరాడి సాధించుకున్న అనేక హక్కులను బడా పారిశ్రామిక ,కార్పొరేట్ల ఆనందం కొరకు నిర్వీర్యం చేశారని దేశ సంపద సృష్టిస్తున్న కార్మిక వర్గ చట్టాల అమలకై పోరాడుదామని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాజు, షేక్షావలి, నాగరాజు, శ్రీనివాసులు, ఎల్లప్ప వీరేషు, ఎం వీరేష్ యూనియన్ల నాయకులు పాల్గొన్నారు




# దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి...



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో రామరాజు ఏప్రిల్ 26 :-ఇళ్లలో దొంగతనాల సంఖ్య రోజుకి పెరుగుతుందని వేసకాలంలో ఇవి మరింతగా పెరిగే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని పోలీస్ శాఖ ఉద్యోగి దిలీప్ కుమార్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రోజురోజుకీ బంగారం ధర పెరగడంతో చైన్ స్నాచింగ్లు అధికమయ్యాయి అని అన్నారు. అదేవిధంగా వాహనాలను కూడా చెడు అలవాట్లు గురైన యువకులు దొంగిలిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా శివారు ప్రాంతాల గృహాలపై దొంగలు కన్నేసి ఎవరైనా బయటికి వెళితే చాలు ఇల్లు దోచుకుంటున్నారని అన్నారు. నగదు, బంగారు వస్తువులను బ్యాంకుల్లో భద్రపరుచుకోవాలని ఆయన సూచించారు. రెండు మూడు రోజులకు మించి ఇతర ప్రాంతాలకు వెళితే కుటుంబాలు ముందుగానే పోలీస్ స్టేషన్ కు తెలియపరిస్తే ఆధునిక సాంకేతిక పరికరాలతో ఇంటికి రక్షణ కల్పిస్తారని అన్నారు. అపార్ట్మెంట్లలో సీసీ కెమెరాలు అమర్చుకుంటే అక్కడ దొంగతనాలు నిరోధించవచ్చుని దిలీప్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, చింతపల్లి సుబ్బారావు, శిరీష ,రాజా తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ యాంకరేజ్ పోర్టును సందర్శించిన రాష్ట్ర మంత్రి జనార్ధన్ రెడ్డి



కాకినాడ, ఏప్రిల్ 26 (నిజం చెపుతాం ప్రతినిధి):రాష్ట్రంలోని సువిశాలమైన తీర ప్రాంతం, సహజ వనరులను సమర్ధవంతంగా వినయోగించుకునే విధంగా పోర్టులు, ఫిషింగ్ హార్బర్లను త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా ఆయన శనివారం యాంకరేజ్ పోర్టును అధికారులతో కలిసి సందర్శించారు. అనంతరం యాంకరేజ్ పోర్టు నుంచి బార్జిలోకి లోడింగ్ ప్రక్రియను మారిటైమ్ బోర్డు, పోర్టు అధికారులతో కలిసి పరిశీలించచారు. అనంతరం కాకినాడ సీ పోర్టు ను పరిశీలించారు. మంత్రి మీడియా ప్రతినిధులన ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం కాకినాడలో పోర్టులు, ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి పనులను పర్యవేక్షించేందుకు రావడం జరిగిందన్నారు... కాకినాడ గేట్ వే పోర్టు లిమిటెడ్ 2018 లో ఎంవోయూ చేసుకోవడం జరిగిందని ఈ ప్రాజెక్టు ద్వారా 3 బెర్త్ ల నిర్మాణం కూడా పూర్తి చేయడం జరిగిందన్నారు. వీటిలో ఒక బెర్త్ ను బొగ్గు కొరకు, మిగిలిన 2 బెర్త్ ల ద్వారా ఇతర అవసరాలు తీర్చుకోవడం కోసం ఉపయోగించు కుంటున్నమని ఆయన తెలిపారు. 2022 లో ఈ ప్రాజెక్టు ప్రారంభం కాగా, ఇప్పటి వరకు 16 మిలియన్ మెట్రిక్ టన్నులు ఎగుమతులు చేస్తున్నారు.. 2026 లక్ష్యంగా పెట్టుకుని ఈ పోర్టు అభివృద్ధి పనులు పూర్తి చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని వారిని ఆదేశించడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ పోర్టులో అరబిందో ఇన్ ఫ్రా 74 శాతం మరియు 26 శాతం జీఎం ఆర్ వాటా ఉందని.. దీనిలో ప్రభుత్వం రెవెన్యూ షేర్ వాటా 2.7 శాతం తీసుకోవడం జరుగుతోంది.. 31 నుంచి 40 సంవత్సరాలకు 5.4 రెవెన్యూ వాటానూ, 40 నుంచి 50 సంవత్సరాల వరకు 10.80 శాతం రెవెన్యూ షేర్ ప్రభుత్వానికి వస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు మొత్తం విలువ రూ.2,621 కోట్లు.. ఇప్పటికే 28 శాతం పనులు పూర్తి చేశారు.. మిగిలిన పనులు జూన్ 2026 పూర్తి చేయాలని ఒప్పందంలో ఉందన్నారు. భూసేకరణ వంటి కొన్ని సమస్యలు ఉన్నాయి.. వీటిని ఆర్డీవో, మారిటైమ్ బోర్డు సీఈవోలు త్వరితగతిన పరిష్కరించే ప్రయత్నం చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.. తద్వారా ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేస్తామని మంత్రి తెలియజేశారు.కాకినాడ, ఏప్రిల్ 26 (నిజం చెపుతాం ప్రతినిధి)రాష్ట్రంలోని సువిశాలమైన తీర ప్రాంతం, సహజ వనరులను సమర్ధవంతంగా వినయోగించుకునే విధంగా పోర్టులు, ఫిషింగ్ హార్బర్లను త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా ఆయన శనివారం యాంకరేజ్ పోర్టును అధికారులతో కలిసి సందర్శించారు. అనంతరం యాంకరేజ్ పోర్టు నుంచి బార్జిలోకి లోడింగ్ ప్రక్రియను మారిటైమ్ బోర్డు, పోర్టు అధికారులతో కలిసి పరిశీలించచారు. అనంతరం కాకినాడ సీ పోర్టు ను పరిశీలించారు మంత్రి మీడియా ప్రతినిధులన ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం కాకినాడలో పోర్టులు, ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి పనులను పర్యవేక్షించేందుకు రావడం జరిగిందన్నారు... కాకినాడ గేట్ వే పోర్టు లిమిటెడ్ 2018 లో ఎంవోయూ చేసుకోవడం జరిగిందని ఈ ప్రాజెక్టు ద్వారా 3 బెర్త్ ల నిర్మాణం కూడా పూర్తి చేయడం జరిగిందన్నారు. వీటిలో ఒక బెర్త్ ను బొగ్గు కొరకు, మిగిలిన 2 బెర్త్ ల ద్వారా ఇతర అవసరాలు తీర్చుకోవడం కోసం ఉపయోగించు కుంటున్నమని ఆయన తెలిపారు. 2022 లో ఈ ప్రాజెక్టు ప్రారంభం కాగా, ఇప్పటి వరకు 16 మిలియన్ మెట్రిక్ టన్నులు ఎగుమతులు చేస్తున్నారు.. 2026 లక్ష్యంగా పెట్టుకుని ఈ పోర్టు అభివృద్ధి పనులు పూర్తి చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని వారిని ఆదేశించడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ పోర్టులో అరబిందో ఇన్ ఫ్రా 74 శాతం మరియు 26 శాతం జీఎం ఆర్ వాటా ఉందని.. దీనిలో ప్రభుత్వం రెవెన్యూ షేర్ వాటా 2.7 శాతం తీసుకోవడం జరుగుతోంది.. 31 నుంచి 40 సంవత్సరాలకు 5.4 రెవెన్యూ వాటానూ, 40 నుంచి 50 సంవత్సరాల వరకు 10.80 శాతం రెవెన్యూ షేర్ ప్రభుత్వానికి వస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు మొత్తం విలువ రూ.2,621 కోట్లు.. ఇప్పటికే 28 శాతం పనులు పూర్తి చేశారు.. మిగిలిన పనులు జూన్ 2026 పూర్తి చేయాలని ఒప్పందంలో ఉందన్నారు. భూసేకరణ వంటి కొన్ని సమస్యలు ఉన్నాయి.. వీటిని ఆర్డీవో, మారిటైమ్ బోర్డు సీఈవోలు త్వరితగతిన పరిష్కరించే ప్రయత్నం చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.. తద్వారా ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేస్తామని మంత్రి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు కర్రి పద్మశ్రీ, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరావు, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, మారిటైమ్ బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య, మాజీ జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్, మారిటైమ్ బోర్డ్ సీఈవో ప్రవీణ్ ఆదిత్య, ఫోర్డ్ అధికారి ధర్మశాస్త్ర ఇతర ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెహల్గామ్ ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ సాన సతీష్ బాబు ఆఫీసులో సంతాపసభ...



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో రామరాజు ఏప్రిల్ 26:-పెహల్గామ్ ఉగ్రవాదులు దాడిని ఖండిస్తూ రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు పిలుపు మేరకు కోప్పవరం జంక్షన్ క్యాంపు కార్యాలయంలో సంతాపసభ నిర్వహించి అసువులుబాసిన వారికీ నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ శ్రీ నులుకుర్తి వెంకటేశ్వర్లు, బిజేపీ నాయకులు కర్రి సత్యన్నారాయణ రాజు, క్యాంప్ కార్యాలయం పి ఆర్ ఓ మేకా లక్ష్మణమూర్తి మాట్లాడుతూ ఇది ఒక పిరికిపంద చర్యగా అభివర్ణించారు ధీటుగా జవాబు ఇవ్వాలని కోరుకున్నారు అలాగే 26 మంది మృతుల స్మృతిలో 26 మొక్కలు నాటాలనే ఆలోచనలో ఉన్నట్టు తెలిపారు ఈ సందర్బంగా వారి ఆత్మకు శాంతి చేకూరాలని 2"నిముషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమం లో మాజీ డిప్యూటీ మేయర్ ఆరిగెల శ్రీనివాస్ (బున్ని ) సానా సతీష్ బాబు ఫౌండేషన్ చెర్మెన్ తలాటం హరీష్,చింతపల్లి అర్జున్,బోళ్ల కృష్ణమోహన్, చక్రదరరావు, నాగిరెడ్డి బుజ్జి, రామునాయుడు, దుర్గాప్రసాద్,దొరబాబు, అనిల్,నాని, బర్ల శ్రీనివాస్,శేషు,కోటిపల్లి సతీష్,వాసు, కె.వి.వి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# ఈ నెల 28 న మోడరన్ కాలేజీ లో మోడల్ పాలీసెట్-2025 పరీక్ష



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)ఏప్రిల్ 26..చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో..నిజం చెపుతాం న్యూస్..రామచంద్రపురం పట్టణంలో మోడరన్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఈ నెల 28 న (సోమవారం)ఉదయం 9 గంటలకు మోడల్ పాలీసెట్-2025 నిర్వహిస్తున్నట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు విలేకరులకు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ...ఈ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు, నగదు పురస్కారం అందజేయనున్నట్లు తెలిపారు. సోమవారం ఉదయం 8 గంటలకు మోడరన్ కాలేజీకి వచ్చి నేరుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చని తెలిపారు. అలాగే ఏప్రిల్ 30న జరగబోయే ప్రభుత్వ పాలీసెట్ పరీక్షకు సన్నాహక పరీక్షగా మోడరన్ మోడల్ పాలీసెట్ ఉపయోగపడుతుందని రావు పేర్కొన్నారు.

# మత్స్యకార భరోసా పథకం రెట్టింపు భృతి మాప్రభుత్వం ఘనత...

## - ఎంపీ సానా సతీష్ బాబు




కాకినాడ, ఏప్రిల్ 26 నిజం ప్రతినిధి):ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం మరో ప్రజా సంక్షేమకార్యక్రమముకు నాంది పలికింది గంగపుత్రులకు ప్రతి ఏటా 2 నెలలు పాటు ఉండే చేపల వేట నిషేధ కాలంలో మత్స్య కార కుటుంబాల జీవనం కోసం ఇచ్చే భృతి ని రెట్టింపు చేస్తానని ఎన్నికల హామీలలో భాగంగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మాటిచ్చారు ఆ మాటను నిలబెట్టుకొంటూ రూ. 10,000 నుండి 20,000 లకు పెంచిన భృతినీ రాష్ట్ర వ్యాప్తం గా మొత్తం: ₹258.356 కోట్ల రూపాయలను 1,29,178 మంది లబ్దిదారులకు ఇందులో కాకినాడ జిల్లా లో 4451 బొట్లు, 24762 మంది లబ్ధిదారులకు 49.504 కోట్లు నేడు స్వయంగా %ఐదీు% ద్వారా అందించారుఈ పథకం రాష్ట్ర ప్రభుత్వం పేద మత్సకారులకొరకు చేపట్టిన ఒక మహత్తర కార్యక్రమం అని వేట నిషేధ కాలంలో దీని ద్వారా మత్స్యకారులకు ఆర్ధిక సహాయం అందుతుందని. ముఖ్యంగా వారి జీవనోపాధిని నిలబెట్టేందుకు ఇది ఉపయోగ పడుతుంది తెలిపారు గత ప్రభుత్వ అనాలోచిత అప్పులు వల్ల మన రాష్ట్రం ఎంతో ఆర్థిక ఇబ్బధులలో ఉన్నా మా నాయకుడు నారా చంద్రబాబు నాయుడు యొక్క మేధోశక్తితో సంపద సృష్టిస్తూ ఎన్నకల హామీలను ఒక్కొక్కటిగా పూర్తిచేయడం మా ప్రభుత్వం యొక్క చిత్త శుద్ధికి నిదర్శనం అని ఎంపీ సానా సతీష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఆడశిశు జననాల పట్ల పిసిపి ఎన్డిటి చట్టాన్ని మరింత పట్టిష్ఠం చేయాలి

## - ఇన్చార్జి కలెక్టర్ రాహుల్ మీనా

కాకినాడ, ఏప్రిల్ 26 (నిజం ప్రతినిధి):ఆడశిశు జననాల పట్ల వివక్షను పూర్తిగా రూపుమాపేందుకు పిసిపిఎన్డిటి చట్టాన్ని మరింత పటిష్టంగా అమలు చేయాలని ఇన్చార్జి కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం కలెక్టరేట్ కోర్టు హాలులో పిసిపిఎన్డీటి చట్టం అమలుపై ఏర్పాటైన జిల్లా స్థాయి కమిటీ సమావేశం ఇన్చర్జీ కలెక్టర్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధ్యక్షతన జరిగింది. సమావేశంలో కడపటి సారి జరిగిన సమావేశంలో చర్చించిన అంశాలపై చేపట్టిన చర్యలను చర్చించి, కొత్తగా ఏర్పాటు చేసేందుకు ఒకటి, రెన్యూవల్ కొరకు ఒకటి అందిన అల్ట్రా సౌండ్ స్కానర్ల్ ధరఖాస్తులకు కమిటీ ఆమెదం జారీ చేసింది. అలాగే జిల్లాలో అల్ట్రసౌండ్ స్కానర్లను పిండ లింగ నిర్ధారణకు దుర్వినియోగం చేయకుండా నిరోధించేందుకు స్కానింగ్ సెంటర్లలో నిర్వహించిన రహస్య డెకాయ్ ఆపరేషన్ల గురించి జేస సమీక్షించి, వాటికి చేసిన ఖర్చును ఆమోదించారు. డెకాయి ఆపరేషన్లు నిరంతరం కొనసాగించాలని, ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పిసిపిఎన్డీటి చట్టం లో నిర్ధేశించిన నిబంధనలు అన్ని స్కానింగ్ సెంటర్లలో తప్పని సరిగా పాటించేలా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ డా.జె.నరశింహనాయక్, ప్రోగ్రామ్ ఆఫిసర్లు డా.రమేష్, డా.పి.సరిత, డా.కెవి సుబ్బరాజు, ఎపిపి డి.నాగబాబు పోలీస్ అధికారి పి.రామచంద్రరావు, డెమో రాజు, ఎన్జిఓ ప్రతినిధులు ఎస్.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# భారత చట్టం ద్వారా గ్రామాల భూ సమస్యలకు వెంటనే పరిష్కారం

**- జిల్లా కలెక్టర్, అద్వైత్ సింగ్ కుమార్,**
**- ఎమ్మెల్యే కోరం కనకయ్య పిలుపు.**



గార్ల,ఏప్రిల్ 26,(నిజ%శీ% న్యూస్.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి - చట్టం 25, అవగాహన సదస్సు శనివారం నాడు గార్ల ఏవిఆర్ ఫంక్షన్ హాల్ లో మండల రైతు వేదికలలో , జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాంచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, స్థానిక ఎమ్మెల్యే ఘోరం కనకయ్య, సొసైటీ చైర్మెన్, వడ్లమూడి దుర్గా ప్రసాద్, తదితరులు స్టేజి పై హాజరైనారు. తెలంగాణ గీతం ఆలపించిన అనంతరం, టూరిస్ట్ లపై, ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో మరణించిన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం రైతులకు భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం అంశాలపై అవహన కల్పించారు, ఈ సందర్భంగా, కలెక్టర్, ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా చారిత్రాత్మకమైన నూతన భూభారతి చట్టం అని, సామాన్య ప్రజలకు క్షేత్రస్థాయిలోనే భూ సమస్యల పరిష్కారం, నూతన ఆర్ఓఆర్ చట్టం ద్వారా పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని,రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. దీని ద్వారా భూ ఆక్రమణలకు కూడా చెక్ పెట్టవచ్చని స్పష్టం చేశారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్హాచేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజనల్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని గుర్తు చేశారు.అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని,దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.హాప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామాల భూ సమస్యల పరిష్కారం కోసం నూతన చట్టం ఎంతోఉపయోగపడుతుందని,గత ధరణి వ్యవస్థ నిర్లక్ష్యం వలన అనేక మంది రైతులు ఇబ్బందుల పాలు అయ్యారని, ప్రస్తుత చట్టం ద్వారా క్షేత్రస్థాయిలోనే భూ సమస్యను పరిశీలించి పరిష్కరించడానికి అధికారులు సిద్ధంగా ఉన్నారని మే జూన్ నెలలో పూర్తిస్థాయిలో భూభారతి చట్టం అమలులోకి రానుందని తెలిపారు. సంబంధిత జిల్లా, మండల, అధికారులు, అధిక సంఖ్యలో రైతులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టుల భద్రత చట్టం అమలుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలి...

**- జాతీయ సమావేశంలో టీ.ఎస్.జే.యూ నేతలు.**



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఏప్రిల్ 26: దేశ వ్యాప్తంగా జర్నలిస్టులకు భద్ర చట్టం అమలు చేసేందుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని నేషనల్ జర్నలిస్ట్ యూనియన్ (ఇండియా) (ఎన్ యు జె ఐ)కార్యవర్గ సమావేశంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టిఎస్ జెయు) ప్రతినిధులు సూచించారు. రాజస్థాన్ రాష్ట్రంలోని బికనేర్ పట్టణంలో ఈనెల 26,27 తేదీలలో ఎన్ యు జె (ఐ)జాతీయ కార్యవర్గ సమావేశాలు జరిగాయి. ఈ సమావేశానికి జాతీయ అధ్యక్షుడు సురేష్ శర్మ అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి త్రియగ్ నారాయణ, జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్ పాల్గొనగా టిఎస్ జేయు తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పావుశెట్టి శ్రీనివాస్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్ లు మాట్లాడుతూ తెలంగాణలో జర్నలిస్టులో గత దశాబ్ద కాలంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం టిఎస్ జెయు ఆధ్వర్యంలో పలు పోరాటాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విధి నిర్వహణలో భాగంగా అనేకమంది జర్నలిస్టులు దాడులకు గురవుతున్నారని వివరించారు. దీంతో జర్నలిస్టులకు భద్రత కరువవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని దృష్టిలో ఉంచుకొని జర్నలిస్టుల భద్రతా చట్టాన్ని పక్కాగా రూపొందించి అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమాల కోసం ప్రత్యేక పథకాలను రూపొందించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర అధ్యక్షులు నారగాని పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ల ఆధ్వర్యంలో టిఎస్ జేయూ సభ్యులకు రూ.5 లక్షల ఇన్సూరెన్స్ ను యూనియన్ నిధుల ద్వారా అందజేస్తున్నట్లు తెలుపడంతో సభ్యులు అభినందించారు. కేంద్ర ప్రభుత్వం రైల్వే రాయితీ పాసులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఎలాంటి నిభందనలు లేకుండా ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేక పథకానికి రూపకల్పన చేయాలని కోరారు. ఇందుకోసం ఎన్.యూ.జె(ఐ) ఆధ్వర్యంలో పోరాటానికి రూపకల్పన చేయాలని సూచించారు. అనంతరం జాతీయ అధ్యక్ష, కార్యదర్శులకు మెమోరాండం అందజేశారు. ఈ సమావేశంలో దేశంలోని 29 రాష్ట్రాల ఎన్ యు జె (ఐ) ప్రతినిధులు, ఆయా రాష్ట్రాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# పెండింగ్ భూ సమస్యలకు భూభారతితో మోక్షం

**- అసైన్డ్ భూములు క్రయవిక్రయాలు చేయకూడదు**
**- కొత్త చట్టంలో అప్పీలు వ్యవస్థ 30 రోజుల్లో మ్యూటేషన్ ధరఖాస్తుల పరిష్కారం.**
**- రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం జిల్లా కలెక్టర్ దివాకర టీ ఎస్**



ఏటూరునాగారం (నిజం చెపుతాం) ఏప్రిల్ 26ధరణి కారణంగా యేండ్ల తరబడి పెండింగ్ లో ఉన్న రైతు భూ సమస్యలకు భూభారతి చట్టం ద్వారా మోక్షం కలగనుంది. ఏజెన్సీ ప్రాంతంలో ఎల్ టి ఆర్.1/70 గిరిజన చట్టాలు వర్తిస్తాయి. ఏజెన్సీలో గిరిజనేతరులకు పట్టాలు ఇవ్వడం కుదరదని కలెక్టర్ స్పష్టం చేశారు.1970 వరకు గిరిజన చట్టాలు వర్తిస్తాయి అన్నారు. అసైన్డ్ భూమి అమ్మకం. కొనుగోలు చేయకూడదన్నారు. వారసులకు మాత్రమే పట్టాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇనాం భూములు ఓ ఆర్ సి ప్రకారం దరఖాస్తు చేసుకోవాలి జిల్లా కలెక్టర్ దివాకర్ తెలిపారు.ఆదివారం ఏటూరు నాగారం మండల కేంద్రంలోనీ ఐటిడిఏ కార్యాలయం సమావేశం మందిరంలో ఏటూరు నాగారం తాసిల్దార్ జగదీశ్వర్ అధ్యక్షతన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు.కార్యక్రమానికి ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ముఖ్య అతిథిగా హాజరయ్యారుఈ సందర్భంగజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కొత్త చట్టం వల్ల రైతులకు, ప్రజలకు చేకూరే ప్రయోజనాలు, చట్టంలో పొందుపర్చిన కీలక అంశాల గురించి అవగాహన కల్పించారు. ధరణి రికార్డులను భూభారతిలో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరికైనా భూముల రికార్డుల విషయంలో తప్పులు ఉంటే, ఈ చట్టం అమలులోకి వచ్చిన ఏడాది కాలం లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అధికారులు గ్రామాలకు వచ్చి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. ఈ అర్జీలను పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా తప్పులను సవరిస్తారని, ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. మొదటి అంచెలో ఆర్డీఓ అప్పీలును పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటారని, అయినా సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని, ల్యాండ్ ట్రిబ్యునల్ ను కూడా అప్పీలు చేసుకునేందుకు భూభారతి చట్టం అవకాశం కల్పిస్తుందని వివరించారు. రైతులు భూ సమస్యలపై కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, నిర్దిష్ట కాల వ్యవధిలో వాటిని పరిష్కరించి, రైతుల భూములపై వారికి హక్కులు ఏర్పరుస్తూ, వారికి పూర్తి భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా పట్టా పాస్ బుక్కులలో సమగ్ర వివరాలతో, హద్దులను పేర్కొంటూ భూమి పటం (మ్యాప్) పొందుపరుస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు సర్వే మ్యాప్ రూపొందించి పట్టా పాస్ బుక్కుకు జత పరుస్తారని అన్నారు. ఆధార్ తరహాలోనే భూముల వివరాలతో కూడిన భూధార్ నెంబర్ కేటాయిస్తారని తెలిపారు. ఈ చట్టంలో ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు కూడా హక్కుల రికార్డు ఉంటుందన్నారు. ఎవరైనా మోసపూరితంగా హక్కుల రికార్డులు తారుమారు చేసి ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే అలాంటి పట్టాలను రద్దు చేసే అధికారం భూభారతి ద్వారా అధికారులకు కల్పించారని వివరించారు. ధరణిలో కొన్ని భూ సమస్యల పరిష్కారానికి అవకాశం ఉండేది కాదని, అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రాహుల్. ఎంపీ ఓ కుమార్. రెవిన్యూ ఇన్స్పెక్టర్. చిక్కుల కిరణ్. జూనియర్ అసిస్టెంట్ గంపల శంకర్.స్థానిక అధికారులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్వేరోస్ మహబూబాద్ జిల్లా అధ్యక్షుడిగా బాషపంగు మహేందర్ ఎన్నిక

**- ప్రధాన కార్యదర్శి చిర్ర సతీష్ గౌడ్**



తొర్రూరు ఏప్రిల్ 26(నిజం చెపుతాం)స్వేరోస్ ఇంటర్నేషనల్ మహబూబాబాద్ జిల్లా నూతన కమిటీని శనివారం తొర్రూరు పట్టణ కేంద్రంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా స్వేరోస్ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు మారపెల్లి మనోజ్ స్వేరో, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ శనిగరం శ్రీనివాస్ స్వేరో లు మాట్లాడుతూ స్వేరో ఇంటర్నేషనల్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఒక గొప్ప ఆలోచనతో అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం అనే నినాదంతో ఈ యొక్క స్వేరోస్ ఇంటర్నేషనల్ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అనంతరం మహబూబాబాద్ జిల్లా స్వేరోస్ ఇంటర్నేషనల్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా బాషపంగు మహేందర్ స్వేరో, ఉపాధ్యక్షులుగా నెమ్మది రమేష్ స్వేరో, మంగళ పెల్లి త్యాగరాజు స్వేరో, ప్రధాన కార్యదర్శి చిర్రా సతీష్ గౌడ్ స్వేరో, అధికార ప్రతినిధి వేల్పుల నాగరాజు స్వేరో, కోశాధికారి పుల్లూరి ప్రశాంత్ స్వేరో, జాయింట్ సెక్రెటరీ దాసరి సతీష్ స్వేరో, బొల్లి కొండ రాజకుమార్ స్వేరో లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బాషపంగు మహేందర్ స్వేరో మాట్లాడుతూ కమిటీ సభ్యులంతా కలిసికట్టుగా పనిచేసి సైరో నెట్వర్క్ ని జ్ఞాన సమాజమే నిర్మాణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. తమ ఎన్నికకు కృషి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ ఇంటర్నేషనల్ సీనియర్ నాయకులు వేల్పుల ఐలన్న స్వేరో, దర్శనాల ఉమేష్ స్వేరో, జింక లక్ష్మణ్ స్వేరో, ఇండ్ల వెంకటేశ్వర్లు స్వేరో, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి చేయూత అందజేత



తొర్రూరు ఏప్రిల్ 26(నిజం చెప్పుతాం)నిరుపేద బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు అండగా నిలిచి ఆర్థిక చేయూత అందజేశారు.మండలంలోని వెలికట్ట గ్రామానికి చెందిన దడిగల రాములమ్మ ఇటీవల మరణించగా శనివారం బాధిత కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులు సందర్శించి పరామర్శించారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేరకు మండల మహిళ నాయకురాలు మాలోతు సునీత రాజేందర్ రూ. 5 వేల ఆర్థిక సాయం అందించగా,గ్రామ కాంగ్రెస్ నాయకులు దేశ గాని బిక్షపతి గౌడ్ 50 కిలోల బియ్యం వితరణ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ...ఆపదలో ఉన్న పార్టీ కుటుంబాలను ఆదుకునేందుకు ఎల్లవేళలా ముందు ఉంటామని, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డిల సహకారంతో కష్టకాలంలో అండగా నిలుస్తామని తెలిపారు. పార్టీ కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు కనుకుంట్ల కుమార్, కాంగ్రెస్ నాయకులు దామోదర్ రావు,దీకొండ యాకన్న, బందు వెంకన్న, పబ్బాల రాము, బందు సంజీవ, దీకొండ సుధాకర్, యూత్ నాయకులు రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# జై భారతిచట్టంబిరైతులచుట్టం...

**- భూభారతి చట్టం ద్వారా ఉచిత న్యాయ సేవలు క్షేత్రస్థాయిలో నిరుపేదలకు అండగా నూతన చట్టం ఉంటుంది.**
**- దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్న పేదల ప్రభుత్వం.**
**- "సన్న బియ్యం పథకం దేశానికి ఆదర్శం.**




కావూరి రామచంద్రయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఇల్లందు ఏ బ్లాక్ ఉపాధ్యక్షు లు. సివిల్ ప్రొటెక్షన్ లీగల్ సర్వీస్ స్టేట్ ఇన్చార్జ్.మహబూబాబాద్ జిల్లా ప్రతిని ధి, ఏప్రిల్ 26, (నిజం న్యూస్).తప్పులతడకగా ఉంటున్న ధరణి నీ పక్కకు జరిపి నూతన చట్టం ద్వారా భూభారతి 2025 ను తీసుకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కావూరి రామచంద్రయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఇల్లందు ఏ బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు. రైతులకు నిరుపేదలకు ఎలాంటి భూ సమస్యలు రాకుండా ఉన్న-సమస్యలను పరిష్కరించడానికి ఉచిత న్యాయ సేవలు సమస్య ఉన్న చోటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి భూ సమస్యను ఎమ్మార్వో స్థాయి నుండి ఆర్డీవో స్థాయి అధికారి కలెక్టర్ తదితర స్థాయిలలో వారికి కేటాయించిన సమయాలలో భూ సమస్యను పరిష్కరించడం కోసం ఈ చట్టం ప్రత్యేకత అని రావూరి రామచంద్రయ్య అన్నారు.గ్రామస్థాయిలో, మండల స్థా యిలో భూభారతి 25, చట్టం నీ రైతులకు ప్రజలకు అవగాహన కల్పించుటకు ప్రజా సదస్సులను ఏర్పాటు చేస్తున్న జిల్లా ఇన్చార్జి మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి రావూరి రామచంద్రయ్య కృతజ్ఞతలు తెలిపారు.

# హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుల్ని సన్మానించిన ఎమ్మెల్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు జెల్లభాస్కర్




తొర్రూర్ ఏప్రిల్ 26(నిజం చెప్పుతాం) తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన మహబూబాబాద్ జిల్లా మాదిగ లాయర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు జల్ల భాస్కర్ కలిసి శుభాకాంక్షలు చెప్పి సన్మానించారు అనంతరం జిల్లా అధ్యక్షులు భాస్కర్ మాట్లాడుతూ భవిష్యత్తులో నూతనంగా న్యాయవాద వృత్తులకు వస్తున్నటువంటి జూనియర్ న్యాయవాదులకు రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ స్టైఫండ్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు న్యాయవాద వృత్తిలో రాణించే విధంగా జూనియర్ న్యాయవాదులకు సమ్మర్లో పది రోజులు శిక్షణ తరగతులు కల్పించాలని సీనియర్ న్యాయవాదులతో రిటైర్ జడ్జిలతో చట్టాల పైన అవగాహన కల్పించాలని కోరారు ఈ సమావేశంలో వైస్ ప్రెసిడెంట్ రాజేశ్వర్ రెడ్డి, హైకోర్టు న్యాయవాదులు దున్న అంబేద్కర్ భైరపాక ఆనంద్ కుమార్ పోలీస్ కానిస్టేబుల్ మందుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# పాలకుర్తి గడ్డ, ఝాన్సీ,యశస్వినిరెడ్డి అడ్డా

**-%అ% కాంగ్రెస్ యువజన నాయకులు పుప్పాల మధుకుమార్**



తొర్రూర్ ఏప్రిల్ 26 ( నిజం చెప్పుతాం)మహబూబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలో శనివారం రోజున కాంగ్రెస్ యువజన నాయకులు పుప్పాల మధుకుమార్ మాట్లాడుతూ..గత ప్రభుత్వాల్లోని నాయకులు తమ అవసరాలకు రాజకీయ లబ్ధి కోసమే పాలకుర్తిని వాడుకున్నారు.10 సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సిరిసిల్ల, గజ్వేల్, సిద్దిపేటకు, మాత్రమే నిధులు కేటాయించి,వరంగల్లో ఏ నియోజకవర్గానికి అభివృద్ధికి సహకరించలేదు ఇప్పుడు కేవలం ప్రజల మైండ్ సెట్,డైవర్ట్ చేయడానికి మారడానికి,అధికారంలో ఉన్నప్పుడు కూడా పెట్టిన సొమ్ముతో విచ్చలవిడిగా సభ ఏర్పాటు కొనసాగిస్తున్నారు, కానీ తెలంగాణ ప్రజలు చాలా శక్తివంతమైన ప్రజలు ఇలాంటి నాయకులకు తెలంగాణలో చోటు ఉ ండదు.రాజకీయ ఉనికి కోసమే టిఆర్ఎస్ సభలు సమావేశాలు ఏర్పాటు చేస్తుందన్నారు.ప్రజా ప్రభుత్వం తెలంగాణలో ఏర్పడ్డాక ప్రజలకు అనుకూలంగా నిర్ణయాలు జరుగుతున్నాయి,గత ప్రభుత్వం తొర్రూర్ ను డివిజన్ కేంద్రంగా ప్రకటించింది కానీ డివిజన్ కేంద్రానికి ఉండవలసిన, కావలసిన ఏ ఒక్క సదుపాయం కూడా అందుబాటులో లేదు,పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గెలిచిన తర్వాత ప్రజలందరూ సంతోషంగా ఉ న్నారు.పాలకుర్తి స్థానిక సంస్థ ఎన్నికలలో పార్టీని క్లీన్ షిప్ చేయడానికి ప్రజలందరూ ఎదురుచూస్తున్నారు.రాష్ట్రం నుంచి అత్యధికంగా నిధులు తీసుకొచ్చే పాలకుర్తి అభివృద్ధి ధ్యేయంగా ఎమ్మెల్యే పనిచేస్తున్నారు,కాంగ్రెస్ పార్టీ పైన అనుచిత వ్యాఖ్యలు చేసే అసత్య ప్రచారాలు చేస్తే రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెప్తారు అన్నారు..పాలకుర్తి అభివృద్ధిని జీర్ణించుకోలేక టిఆర్ఎస్ పార్టీ అసత్య ప్రచారం చేస్తున్నారు.ఇలాంటి అసత్యం ప్రచారాలకు, అబద్ధాలకు, అవాస్తవాలకు ఎమ్మెల్యే గారు పట్టించుకోరు. పాలకుర్తి అభివృద్ధి దిశలో ముందుకు తీసుకొస్తున్నారు.పాలకుర్తిలో ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీది విజయమని కాంగ్రెస్ యువజన నాయకులు పుప్పాల మధుకుమార్ అన్నారు.

# ఉద్యమం పేరు చెప్పి పదేళ్లు అధికారం అనుభవించారు తప్ప బి ఆర్ ఏస్ చేసిన పని శూన్యం

**- వరంగల్ జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**




నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి ఏప్రిల్ 26( నిజం న్యూస్)ఉద్యమం పేరు చెప్పి పదేళ్లు అధికారం అనుభవించారు తప్ప బిఆరెస్ చేసిన పని శూన్యం అని వరంగల్ జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ విలేకరుల సమావేశంలో అన్నారు. అలాగఅధికారాన్ని అడ్డుపెట్టుకొని భూకబ్జాలు చేశారు తప్ప అభివృద్ధి చేయలేదు వరంగల్ కు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు.అందుకే వరంగల్ నగరంలో సభ పెడితే ఫెయిల్ అవుతుందని కరీంనగర్, సిద్దిపేట బార్డర్లో పెట్టుకుంటున్నారు. గప్పులు కొట్టే పిట్టలదొర మళ్లీ వస్తున్నాడు ఓరుగల్లు ప్రజలు తస్మాత్ జాగ్రత్త. ఎల్కతుర్తిలో స పెట్టి చలో వరంగల్ అని పిలుపునియ్యడం సిగ్గుచేటు. వరంగల్ కు మాస్టర్ ప్లాన్ అమలుచేయకుండా పదేండ్లుఅభివృద్ధిని అడ్డుకొని 50 ఏళ్లు నగరాన్ని వెనక్కి నెట్టిన నీచపు చరిత్ర బిఆర్ఎస్ పార్టీది.ప్రతి ఏడాది వరంగల్ కు 300 కోట్లు ఇస్తామని ప్రజలను మోసం చేసిన పార్టీ బి.ఆర్.ఎస్ పార్టీ.2014 సం.లో మడికొండలో జరిగిన సభలో మీరే కదా ఏడాదిలోపు డబుల్ బెడ్ రూమ్ లు కట్టించి యాటపోతు కోసి, కల్లు గుడాలతో గృహప్రవేశాలు చేస్తామన్నది.వరంగల్లోని పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని ఇవ్వకుండా ప్రచారం చేసిన పార్టీ బిఆర్ఎస్.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అంతర్గత రోడ్లు అంటూ ఆకాశాన్ని తాకే హామీలు ఇచ్చిన బిఆర్ఎస్ పార్టీ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు.2023 ఎన్నికల ముందు 750 కోట్లతో అభివృద్ధి పనుల శంకుస్థాపనకు కొబ్బరికాయ కొట్టిన కేటీఆర్ ఎక్కడ నీ అభివృద్ధి కాకతీయుల ఘన చరిత్ర కలిగిన ఓరుగల్లు మహానగరాన్ని చిన్నచూపు చూసిన పార్టీ బి ఆర్ ఎస్ సిద్దిపేటను అభివృద్ధి చేసుకోవడం కోసం వరంగల్ నిధులను మళ్లించిన దరిద్రపు పార్టీ బిఆర్ఎస్.ఉమ్మడి వరంగల్ ను 6 ముక్కలు చేసి, నగరాన్ని రెండు ముక్కలు చేసిన నీచపు చరిత్ర బిఆరెస్ ది.కేంద్ర ప్రభుత్వం ఎయిర్పోర్ట్ మంజూరు చేసిన భూసేకరణ చేయకుండా అడ్డుకున్న పార్టీ టిఆర్ఎస్.సైనిక్ స్కూల్, హెచ్ ఆర్ డి రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ లాంటి కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థలకు భూమి కేటాయించకుండా అడ్డుకున్న పార్టీ బి ఆర్ ఎస్ వరంగల్లోని వ్యాపారులను అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన పార్టీ బిఆర్ఎస్ ఏ ముఖం పెట్టుకొని వరంగల్ సమీపంలో సభ పెడుతున్నారో వరంగల్ ప్రజలకు సమాధానం చెప్పాలబిఆర్ఎస్ పార్టీ పైన కెసిఆర్ పైన ప్రజలు అప్రమత్తంగా ఉండాలి మరోసారి మోసం చేయడానికి వస్తున్నాడు.రైతులను నిండా ముంచిన పార్టీ టిఆర్ఎస్ధరణి పేరుతో రైతులను ఆగం చేసిండు కేసీఆర్.కెసిఆర్ ఎక్కడ సభ పెట్టిన ఆ భూములు కబ్జాలకు గురయ్యాయి గతంలో హనుమకొండ ప్రకాశ్ రెడ్డి పేటలో కావచ్చు హైదరాబాద్ లోని కొంగరకలంలో కావచ్చు అదే జరిగింది.ఇప్పుడు ఎలుకతుర్తి సమీప గ్రామాల రైతులకు కూడా అప్రమత్తంగా ఉండాలి చదును చేసిన భూముల్లో హద్దులు జరిపిన బిఆర్ఎస్ నేతలు గద్దల వాలుతారు అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, వన్నాల వెంకటరమణ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల దీన్ దయాల్, గడల కుమార్, కోశాధికారి కూచన క్రాంతి కుమార్, అధికార ప్రతినిధులు ఆడెపు వెంకటేష్, శ్రీరంగం సాగర్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్, బిజెపి శివనగర్ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, బిజెపి నాయకులు రామిని సుమన్, ముంద్రాతి వెంకటేశ్వర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ఉద్యోగుల పట్ల జాతి వివక్ష...

**- మణికొండ రఘునందన్ రావు ప్రిన్సిపల్ సెక్రటరీ వ్యవసాయ శాఖ, అగ్రికల్చర్ ప్రొడక్షన్ కమిషనర్ తెలంగాణ**
**- ప్రభుత్వాన్ని తప్పు దోవ పట్టిస్తున్న మణికొండ రఘునందన్ రావు.**
**- రాష్ట్రం వ్యవసాయ శాఖలో కోట్లు గడిస్తూ అనేకమంది ఉద్యోగులగోసపుచ్చుకుంటున్న మణికొండ రఘునందన్ రావు.**
**- ఇతనిపై సెంట్రల్ ఈ డి, ఏసీబీలతో దాడులు నిర్వహించాలి.**
**- మణికొండ రఘునందన్ రావు అవినీతి అక్రమాలపై విచారణ జరిపించి అతనిని సస్పెండ్ చేయాలి.**
**- లేనియెడల రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని ముట్టడి చేస్తాం .**
**- ఇతని అవినీతి అక్రమాలపై జాతీయ ఎస్టీ కమిషన్ ఆశ్రయిస్తున్న బోడ రమేష్ నాయక్**
**- లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు తేజావత్ వాసు నాయక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26,( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మార్వో సెంటర్ వద్ద ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా కమిటీ అత్యవసర సమావేశం శనివారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖలో ప్రిన్సిపల్ సెక్రెటరీ గా పని చేస్తున్న మణికొండ రఘునందన్ రావు అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడు. డబ్బు దాహం అతని పేరులోనే ఉంది. అదేవిధంగా రఘునందన్ రావు అగ్ర కులానికి చెందిన వ్యక్తి అయినందున గిరిజన లంబాడి ఉద్యోగుల పట్ల జాతి వివక్ష చూపుతున్నాడు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తన కులం రావు కావడంతో గత పది సంవత్సరాలు దాదాపుగా 10 శాఖలను ఒక్కడే మైంటైన్ చేసి కోట్లలో డబ్బులు సంపాదించాడు. గతంలో అతను నిర్వహించిన శాఖలు పంచాయతీరాజ్ శాఖ, అగ్రికల్చర్ కమిషనర్, అగ్రికల్చర్ వైస్ ఛాన్సర్, మార్కెటింగ్ శాఖ, హార్టికల్చర్ శాఖ అదేవిధంగా జనరల్ అడ్మినిస్ట్రేషన్ వంటి పదవులు అనుభవించి కోట్లలో డబ్బులు గడించాడు. ప్రస్తుతం ప్రభుత్వం మారినా కూడా వ్యవసాయ శాఖలో కావచ్చు ప్రభుత్వం పైన కూడా తన మార్కుచూపించుకుంటున్నాడు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా తప్పుదోవ పట్టిస్తూ ప్రమోషన్ల పేరుతో కోట్లు సంపాదిస్తున్నాడు. ఇతని అవినీతి, అక్రమాలపై వెంటనే విచారణ చేపట్టి అతనిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర ఖజానాకు గండి పెట్టడానికి వేరే శాఖకు బదిలీ అవ్వడానికిసిద్ధపడుతున్నాడురఘునందన్ రావు పాల్పడ్డ అవినీతి అక్రమాల గురించి గతంలో అన్ని శాఖలను మైంటైన్ చేయడానికి రఘునందన్ రావు నియమించిన షాడో కంప్యూటర్ ఆపరేటర్ ఎవరు ? , అతని ద్వారా ఎన్ని కోట్లు అక్రమ డబ్బు సంపాదించాడు ? , కమీషనరేట్ కు సోకుల పేరుతో ఎన్ని కోట్లు సంపాదించాడు ? , బదలీల పేరుతో కలెక్షన్ కింగ్ గా పేరు సంపాదించిన ఘనత రఘునందన్ రావు ది కాదా ? , కో-ఆపరేటివ్ సొసైటీలలో (పి ఏ సి ఎస్) వందల కోట్ల విలువ చేసే భూములను ప్రైవేటు వ్యక్తులకు మూట చెప్పింది రఘునందన్ రావు కాదా ? ఇటువంటి రఘునందన్ రావు అవినీతి, అక్రమాలను రాబోయే రోజులలో దశలవారీగా రఘునందన్ రావు లీలలను బయటపెడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య బాలాజీ నాయక్, జిల్లా నాయకులు లాల్ సింగ్ నాయక్, చక్రవర్తి నాయక్, జైల్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయండి...




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రి ల్ 26,( నిజం న్యూస్)మే నేల 20న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతు పాఖాల కొత్తగూడ, గంగార%శీ% మండలాల పరిధిలో గల భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) ముఖ్య కార్యకర్తల సమావేశం పాఖాల కొత్తగూడ లోని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ఆఫసులో సాంబరాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఎస్.కె మదార్ పాల్గొని మాట్లాడుతూ, కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలో కార్మిక రంగానికి తీవ్ర నష్టం కలిగించే విధంగా కార్మిక చట్టాలను సవరణ చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న 44 కార్మిక చట్టాలను సవరణ చేసి 4కోడ్ లుగా చేసిందన్నారు. ఈ నాలుగు లేబర్ కోడ్ ల వలన యావత్ దేశ కార్మిక వర్గ హక్కుల కు భంగం కలిగే విధంగావ్యవహరిస్తూ,కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఈ కార్మిక చట్టాలను సవరణ చేసిందన్నారు. అంతే కాకుండా సమాన పనికి సమాన వేతం ఇవ్వడలేదన్నారు. కనీస వేతనం నెలకి 26వేయిలు ఇవ్వాలని కార్మిక సంఘాలు అనేక సంవత్సరాలుగా డిమాండ్ చేస్తూన్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. దేశంలో అసంఘటితరంగ కార్మికులకు భద్రతతో కూడిన వేతనాలు ఇవ్వాలని, వారికి భద్రత కల్పించాలని అనేక సంవత్సరాలనుండి భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) ఆందోళనా కార్యక్రమాలు నిర్వహిస్తుంది అయినా ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేకుండా, కార్మికుల ఎడల ద్వంద వైఖరి అవలంభిస్తోందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కళ్ళు తెరిచి కార్మిక చట్టాల సవరణను ఆపి,నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గ హక్కులను రక్షించుకోవడం కోసం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలువంచే విధంగా మే నెల 20న జరిగే దేశవ్యాప్త%శ్రీ% సార్వత్రిక సమ్మెలో అన్నివర్గాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా మండల నాయకులు భాస్కర్ రెడ్డి, గుండె శ్రీను, రాంబాబు, గట్టి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# దుర్గన్న యూత్ (పుల్లూరు) పేరున క్రికెట్ టోర్నమెంట్స్



గార్ల, ఏప్రిల్ 26, నిజం న్యూస్ గార్ల మండలం పుల్లూరు గ్రామంలో మూడు జిల్లాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్స్ పోటీలు, చిన్ననాటి నుండి సేవా బావం, పేరు ప్రఖ్యాతులు కలిగిన, నా అన్నవారికి తోడుగా నిలిచే, నిక్కచ్చిగా ఉండే మాట్లాడే స్వభావం కలిగిన, అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న, చేసిన పేరు ప్రఖ్యాతలు కలిగిన మండల పుర ప్రముఖులు, వడ్లమూడి దుర్గ (యూత్) పేరున శుక్రవారం నాడు పుల్లూరు పంచాయతీ యువకులు, పెద్దలు కలసి స్వయానా ప్రారంభించినారు. ముఖ్యఅతిథిగా గార్ల బయ్యారం సీఐ బి,రవికుమార్,పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, ఉత్సాహంగా ప్రారంభించడం జరిగినది. ఇంకా ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ శీలంశెట్టి ప్రవీణ్ కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ భూక్యా నాగేశ్వరావు, బానోత్ రవి, కాంట్రాక్టర్ మాజీ సర్పంచ్ రమేష్, మాజీ ఉప సర్పంచ్ సురేష్, నెల్లూరు శీను, లింగాల నాగేశ్వరావు, జల్ల శీను, మాజీ ఎంపీటీసీ దార్న ముత్తయ్య, కత్తెరసాల పూర్ణయ్య, చిన్న నాగరాజు, దర్నం వీరన్న, భోగి వీరయ్య, లక్ష్మయ్య, మధు, సీతయ్య, గోగెనపల్లి గణేష్, మరియు గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# భూభారతి చట్టం ద్వారా రైతు భూసమస్యల పరిష్కారం




కన్నాయిగూడెం నిజం న్యూస్ ఏప్రిల్ 26ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం-2025 ద్వారా రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు. శనివారం కన్నాయి గూడెం రైతు వేదికలో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై తహసీల్దార్ వేణుగోపాల్ అధ్యక్షతన రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారూ.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెకకన్నాయి గూడెం ఏప్రిల్ 26 ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం-2025 ద్వారా రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు. శనివారం కన్నాయి గూడెం రైతు వేదికలో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై తహసీల్దార్ వేణుగోపాల్ అధ్యక్షతన రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారూ.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూభారతి నూతన చట్టంలో పొందుపరిచిన అంశాలు, హక్కుల ద్వారా రైతుల సమస్యలు పరిష్కరించేందుకు అవకాశం ఉందని, తద్వారా ఎంతోమంది రైతుల సమస్యలు పరిష్కరించబడతాయని తెలిపారు. చట్టంలో కీలకమైనది అప్పీలు వ్యవస్థ అని, ఎవరైనా రైతుకు అన్యాయం జరిగినట్లయితే ఆపిల్ వ్యవస్థ ద్వారా న్యాయం పొందవచ్చని తెలిపారు. తహసిల్దార్, ఆర్డీఓ, జిల్లా కలెక్టర్, సి సి ఎల్ ఎ స్థాయిలలో అప్పిలు చేసుకోవచ్చని తెలిపారు. గ్రామాలలో చాలావరకు భూమి హద్దుల గొడవలు ఉ ంటాయని, కానీ భూభారతిలో రీ సర్వే, కొనుగోలు, పాలు పంపకాలు, దస్తావేజులు, విరాసట్ పట్టా మార్పిడికి తప్పనిసరిగా కమతం జతపరచడం వల్ల భవిష్యత్తులో భూ గొడవలు ఉండవని తెలిపారు. భూభారతి చట్టంలో బాధితులకు న్యాయ సలహా వ్యవస్థ ఉందని, గతంలో గ్రామాలలో గ్రామ పరిపాలన, వి ఆర్ ఓ / వి.ఆర్.ఏ వ్యవస్థ ఉండేవని, వారిని ఇతర శాఖలలో సర్దుబాటు చేయడం వల్ల గ్రామాలలో భూ సమస్యలు పెరిగాయని, త్వరలో గ్రామ పాలన అధికారి, లైసెన్స్డ్ సర్వేయర్ల నియామకంతో భూ సమస్యలను తగ్గించవచ్చని తెలిపారు. విరాసత్ మార్పిడికి వారసులకు అందరికీ నోటీసులు జారీ చేసే ప్రక్రియ ఉందని, భవిష్యత్తులో ఎలాంటి గొడవలు ఉ ండవని తెలిపారు. ప్రతి రైతు భూభారతి చట్టంలోని అంశాల పట్ల అవగాహన చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వేణుగోపాల్. ఆర్ ఐ గణేష్.సీనియర్అస్టెంట్ పురుషోత్తం.మండల అధికారులు, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే



తంగళ్లపల్లి, ఏప్రిల్ 26, (నిజం చెపుతాం) ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారుల వద్దకు వెళ్లి సర్వే చేస్తున్న అధికారులుతంగళ్లపల్లి మండలం రామన్నపల్లె గ్రామంలో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వివరాలు నమోదు చేసుకున్న ఆపిసర్లు, లబ్ధిదారులు ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు లోబడి ఇండ్లు నిర్మించుకోవాలని తెలిపిన అధికారులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ లకు విన్నవించి గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యేలా చూస్తానని తెలిపిన కాంగ్రెస్ నేత మాందాటి తిరుపతి యాదవ్ ఈ సర్వేలో హౌసింగ్ ఏఈ, గ్రామ పంచాయతీ కార్యదర్శి, పలువురు లబ్ధిదారులు ఉ న్నారు.

# పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య

తంగళ్లపల్లి, ఏప్రిల్ 26 (నిజం చెపుతాం) మృతుడు, కాసాని వేణు, తండ్రి లక్ష్మయ్య, వయసు 26 సంవత్సరాలు, కులం యాదవ, తంగళ్లపల్లి మండలం అంకుసాపూర్ గ్రామం అను అతడు తన తల్లి దండ్రులకు మూడవ సంతానం, మృతుడికి మూడు సంవత్సరాల క్రితం కడుపు నొప్పి రావడంతో హాస్పిటల్లో చూపించగా అపెండెక్స్ బ్లాస్ట్ అయిందని ఆ సమయంలో ఆపరేషన్ నిర్వహించినారు అని, తర్వాత గత పది రోజుల క్రితం మళ్లీ కడుపు నొప్పి రాగా హాస్పిటల్లో చూపించగా మళ్లీ ఆపరేషన్ చేయాలని డాక్టర్ సూచించి నారు అని, మృతుడు కడుపునొప్పిని భరించలేక, తేదీ:-25.04.2025 రోజున ఉదయం 6:30 గంటల సమయంలో పొలం వద్దకు వెళ్లి పురుగుల మందు త్రాగగా, మృతున్ని హాస్పిటల్ తీసుకువెళ్లి చికిత్స చేయుచుండగా, శనివారం ఉదయం 8:30 గంటల సమయంలో చికిత్స పొందుతూ చనిపోయినాడు అని, మృతుని తల్లి, కాసాని ఎల్లవ్వ, దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగినని తంగళ్లపల్లి ఎస్.ఐ రామ్మోహన్ తేలిపారు.

# క్యాన్సర్ పేషెంట్‌కు మానవతా సహాయం

## మొహమ్మద్ ఖలీల్ అహ్మద్.జిల్లా మైనార్టీ అధ్యక్షుడు.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26, (నిజం న్యూస్)మానవత్వానికి పరమావధి చూపిస్తూ, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మైనార్టీ. మొహమ్మద్ ఖలీల్ ఒక క్యాన్సర్ బాధితునికి సత్వర వైద్య సహాయం అందించారు. ఆర్థికంగా కష్టపడుతున్న రోగి కుటుంబానికి భరోసా కల్పిస్తూ, వైద్య ఖర్చుల కోసం 13800.ఆర్థిక సహాయం, వైద్య పరికరాలు, ఇతర అవసరాలు అందించారు.ఈ సందర్భంగా మొహమ్మద్ ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ. "మన చుట్టూ ఉన్న వారికి సాయం చేయడం మన పౌర బాధ్యత. నేను చేసినది కేవలం నా కర్తవ్యం మాత్రమే," అని తెలిపారు. ఈ ఉదాత్తమైన చర్యకు సమాజం నుంచిప్రశంసలువెల్లువెత్తుతున్నాయిక్యాన్సర్ పేషెంట్ కుటుంబ సభ్యులు ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి ఉదాహరణలు మరెంతో మందిని స్ఫూర్తిప్రదాతలుగా నిలిపేస్తున్నాయి.రోగి సహాయకుడు మొబైల్ నెంబర్ జత చేయబడినది దాతలు సహాయ సహకారాలు అందించాలని కోరడం జరిగినది. 8555916325

# వాహనాలకు మాడిఫైడ్ సైలెన్సర్లను పెట్టుకుంటే చర్యలు తప్పవు

**- శబ్ద కాలుష్య నివారణకు వనపర్తి పోలీసు చర్యలు**
**- 66 సైలెన్సర్లను రోడ్డు రోలర్ తో తొక్కించిన సీఐ**
**- వనపర్తి సీఐ కృష్ణయ్య**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 26 (నిజం చెపుతాం)మాడిఫైడ్ సైలెన్సర్లను అమర్చిన బుల్లెట్లు ఇతర వాహనాల సైలెన్సర్లను గత నెల రోజులుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 66 సైలెన్సర్లను తొలగించినట్లు వనపర్తి సీఐ, కృష్ణయ్య తెలిపారు. వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి సీఐ క్రిష్ణ ట్రాఫిక్ ఎస్సైల ఆధ్వర్యంలో మాడీఫైడ్ సైలెన్సర్లతో నడిపే వాహనాలు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి తొలగిస్తున్నామని తెలిపారు. కొందరు యువకులు వాహనాలకు సంబంధిత సంస్థ ఇచ్చిన సైలెన్సర్లను మార్పు చేసి వింతశబ్దం వచ్చే వాటిని అమర్చి రోడ్లపై అకస్మాత్తుగా ఇంత శబ్దాలు చేయడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నెల రోజులుగా జిల్లా కేంద్రంలో 66 మోడీ ఫైడ్ సైలెన్సర్లను తొలగించి ఒక్కొక్క వాహనదారునికి వెయ్యి రూపాయలు జరిమాన విధించామని తెలిపారు.ఇప్పటివరకు తొలగించిన 66 మోడీ ఫైడ్ సైలెన్సర్ల ఎన్నిసార్లను పాలిటెక్నిక్ కళాశాల ముందు రోడ్డు రోలర్ (ఇంజన్ గుండు) తో తొక్కించడం జరిగింది. శబ్ద కాలుష్యంతో ఇరుగు పొరుగు వాహనాలకు , శబ్దంతో పాదచారులకు ఇబ్బందులు ఎదుర్కొంటారని ఉద్దేశంతో ప్రత్యేక నియంత్రణా కార్యక్రమం నిర్వహించి పట్టణంలో అన్ని తొలిగించనున్నట్లు తెలిపారు.ఈ చర్యల ద్వారా ట్రాఫిక్ నియంత్రణ బలోపేతం అవుతుంది రహదారుల భద్రత పెరుగుతుంది ప్రజల ఆరోగ్యకరమైన వాతావరణం అందుతుందని సీఐ తెలిపారు.ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ, కృష్ణయ్య, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, ట్రాఫిక్ ఎస్సై, సురేందర్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి చట్టం రూప కల్పన

**- పెండింగ్ లో ఉన్న సాదా బైనమా దరఖాస్తులకు మోక్షం:**
**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు:**

తంగళ్లపల్లి, ఏప్రిల్ 26, (నిజం చెపుతాం)భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం రూప కల్పన చేసిందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు అన్నారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు పాల్గొన్నారు. భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు మాట్లాడుతూ, భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025 అమల్లోకి వచ్చిందని, ముందుగా రాష్ట్రంలోని 4 మండలాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని అన్నారు. వారసత్వం లేదా వీలు నామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణిత గడువు 30 రోజుల లోగా పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. భూముల రిజిస్ట్రేషన్ మ్యూటేషన్ సమయంలో తప్పనిసరిగా భూమి పటం అందుబాటులో ఉండాలని, మండలాల్లో లైసెన్స్ సర్వేయర్ల ద్వారా భూమి మ్యాప్ తయారు చేస్తేనే రిజిస్ట్రేషన్ మెడిటేషన్ జరిగేలా చట్టంలో వ్యవస్థ కల్పించామని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు మన జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాది లోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని, దరఖాస్తు దారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యూనల్ లో అప్పీల్ చేసుకోవచ్చని, భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తు దారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని, ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని, రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని, పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీ కరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం తనకా బదిలీ బాగా పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని, స్లాట్ బుకింగ్, స్టాంప్ డ్యూటీ రిజిస్ట్రేషన్ న్యూట్రిషన్ ఫీజు చెల్లింపు అంటే నిర్ణీత తేదీల్లో చట్ట ప్రకారం సొంత దస్తావేజు రాసుకొని సమర్పించాల్సి ఉంటుందని, దస్తావేజుతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన తేదీ నుంచి భూమి పట్టం సమర్పించాలని, భూ భారతి చట్టం పై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని తెలియజెసారు. ఈ కార్యక్రమంలో తంగళ్లపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జాలగం ప్రవీణ్ (టోనీ), జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నాగుల సత్యనారాయణ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వెలుముల స్వరూప, సిరిసిల్ల ఆర్డీఓ రాధాభాయి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ నర్సింగం, తహశీల్దార్ జయంత్, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.







# ప్రతి భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక నూతన "భూభారతి" చట్టం

**- నూతన చట్టం ద్వారా పకడ్బందీగా రెవెన్యూ రికార్డులు**
**- భూ భారతి చట్టం ద్వారా ఉచిత న్యాయ సేవలు, క్షేత్రస్థాయిలో నిరుపేదలకు అండగా నూతన చట్టం.**
**- దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్న పేదల ప్రభుత్వం.**
**- సన్న బియ్యం పథకం దేశానికె ఆదర్శం.**
**- ప్రతి భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక నూతన భూభారతి చట్టం.**
**- ఉగ్రదాడిలో మరణించిన వారికి నివాళి అర్పించిన రెవెన్యూ సదస్సు**
**- ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య. జిల్లా కలెక్టర్, అద్వైత్ కుమార్ సింగ్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26, (నిజం న్యూస్)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన పథకం భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం – 25, అవగాహన సదస్సు శనివారం బయ్యారం మండల కేంద్రం శ్రీ కోదండ రామచంద్ర స్వామి కళ్యాణ మండపం, గార్ల ఏవిఆర్ ఫంక్షన్ హాల్లో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) కె.వీరబ్రహ్మంచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి, చదివి రైతులకు భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం– 2025 పై అవహన కల్పించారు, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, ప్రభుత్వం అత్యంత విప్లవాత్మకమైన పారదర్శకంగా వేగంగా ప్రతి భూ సమస్యలకు పరిష్కారం కోసం నూతన భూభారతి చట్టం ప్రవేశపెట్టిందని,రైతులకు నిరుపేదలకు ఎలాంటి భూ సమస్యల రాకుండా ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ఉచిత న్యాయ సేవలు, సమస్య ఉన్నచోటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి భూ సమస్యను ఎమ్మార్వో స్థాయి నుండి రెవిన్యూ డివిజన్ అధికారి కలెక్టర్ తదితర స్థాయిలలో వారికి కేటాయించిన సమయాలలో భూ సమస్యను పరిష్కరించడం కోసం ఈ చట్టం ప్రత్యేకత అన్నారుగత చట్టంలో రెవెన్యూ అధికారులకు ఎలాంటి సహాయం చేసే అధికారాలు లేక అనేకమంది సివిల్ కోర్టును ఆశ్రయించలేకపోయారు, ఇప్పుడు ఆ సమస్య లేదు అన్నారు, దరఖాస్తులను పరిశీలించి ఇరు వర్గాల వారికి నేరుగా నోటీసులు జారీ చేసి బహిరంగ విచారణ చేసి సమస్యను పరిష్కరించడం జరుగుతుంది అన్నారు,అప్పీల్ చేసే ఆప్షన్ ఈ నూతన చట్టంలో ఉందని అన్నారు. తద్వారా అన్యాయం జరిగిన రైతుకు న్యాయం జరిగేందుకు కృషి చేయొచ్చు అన్నారు, రానున్న రోజుల్లో గ్రామ పాలన అధికారి సర్వేయర్ల నియమించి క్షేత్రస్థాయిలో రెవెన్యూ రికార్డుల నిర్వహణ భద్రంగా ఉండటం జరుగుతుందని పారదర్శకంగా వేగంగా సేవల అందుతాయన్నారు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరి అభ్యున్నతి కోసం కృషి చేస్తూ దేశానికె ఆదర్శంగా నిలిచింది అన్నారు,గత ధరణి కాలంలో పేద రైతులు నిజమైన లబ్ధిదారులు అనేక ఇబ్బందులకు పడ్డారన్నారు, ప్రస్తుతం భూభారతి నూతన చట్టం ద్వారా రైతుకు నిజమైన లబ్ధిదారులకు వెంటనే క్షేత్రస్థాయిలో వారికి కేటాయించిన సమయాలలో సమస్య పరిష్కరించి భూమిని అప్పగించడం జరుగుతుందన్నారు, గతంలో సాదా బైనామా అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ రూల్స్ భూభారతి చట్టం ప్రకారం రికార్డుల నిర్వహణ చేయడం జరుగుతుంది అన్నారు, దేశంలో ఎక్కడ లేని విధంగా సన్నబియ్యం పథకం ప్రవేశపెట్టి పేదవాడికి కడుపునిండా అన్నం తినే విధంగా చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు,మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం, గ్యాస్ పంపిణీ, స్వయం సహాయక ఆర్థిక అభివృద్ధి, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగులైన యువతి యువకులకు ఉపాధి కల్పన భరోసా కల్పించడం జరుగుతుంది అన్నారు, రైతు రుణమాఫీ, రైతు భరోసా బోనస్, రైతు సంక్షేమం కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికా ప్రకారం ముందుకు సాగుతుందన్నారు, (6) గ్యారంటీలు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె .వీరబ్రహ్మచారి మాట్లాడుతూ గత ధరణి పోర్టల్ సమయంలో రెవెన్యూ అధికారులకు చిన్న సమస్యల పరిష్కారం అధికారం కూడా లేకుండా ఉండేదని పేద రైతులు సివిల్ కోర్టుకు పోలేక ఉండిపోయారని ,ప్రస్తుతం భూభారతి చట్టం ద్వారా వారసత్వ భూముల పంపిణీ, గెట్ టు పంచాయితీలు, తదితర భూ సమస్యలు లేకుండా క్షేత్రస్థాయిలో పరిష్కరించడం కోసం ఈ పోర్టల్ లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, ఏజెన్సీ చట్టాలకు లోబడి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు, ఈ రెవెన్యూ సదస్సులో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, ఏడి సర్వే ల్యాండ్ ఏ.నరసింహమూర్తి, ఏడీఏ ఏ.శ్రీనివాస్ రావు, డిపిఓ హరిప్రసాద్, స్థానిక తహసిల్దార్లు బి.విజయ, శారద, ఎంపిడిఓలు విజయలక్ష్మి, మంగమ్మ, పిఏసీఎస్సీ చైర్మెన్ మూల మధుకర్ రెడ్డి, దుర్గప్రసాద్, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.




# మండలంలో ప్రజా సమస్యలు,మట్టి,ఇసుక మాఫియా పై చర్యలు తీసుకోవాలి

**-కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన ప్రెస్ క్లబ్ సభ్యులు.**

బయ్యారం:ఏప్రిల్.26.(నిజం చెపుతాం)మండలంలో గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో మండల ప్రజలు పడుతున్న అవస్థలను అలాగే మండల ప్రజలు ఎదుర్కొంటున్న ఇతర సమస్యల గురించి అలాగే ప్రభుత్వం ఇసుక,మట్టి అక్రమ రవాణా మాఫియాను ఆపడానికి ప్రత్యేక కార్యచరణ తీసుకున్న నేపథ్యంలో బయ్యారం,గార్ల,కొరవి సరిహద్దు మండలాల్లో ప్రవహిస్తున్న పాకాల వాగులో ఇసుక అక్రమ రవాణ పై ప్రత్యేకించి బయ్యారం మండలం లో జరుగుతున్న ఇసుక, మట్టి అక్రమ రవాణా కు సంబంధిత శాఖల నుండి ఎటువంటి అనుమతులు లేకుండా చోరీ జరుగుతున్న వాటిపై ప్రెస్ క్లబ్ నమ్మదగిన సమాచారం ప్రకారం ఆయా ప్రాంతాలను పరిశీలించి నిఘా వేసి సంబంధిత శాఖ అధికారులకు జరుగుతున్న అక్రమాలపై సమాచారం ఇచ్చి, ఈ అక్రమాలను నిలువరించడానికి మీడియా పరంగా ప్రభుత్వ సొమ్ము వృధా కాకూడదనే ఉద్దేశంతో వార్త కథనాలు రాస్తే కొంతమంది పనిగట్టుకొని మీడియా ముసుగులో ఈ కథనాలు రాసిన వారిపై సోషల్ మీడియా లో వాస్తవాలను పక్కనపెట్టి వారికి అనుగుణంగా మండల ప్రజలను మభ్యపెట్టేలా పోస్టులు చేసి, లేని కుల ఉద్వేశాలను రెచ్చగొట్టి ప్రెస్ క్లబ్ సభ్యులపై ప్రత్యక్షంగా, పరోక్షంగా దాడులు చేసే ప్రయత్నం కొనసాగుతున్న నేపథ్యంలో గత నాలుగు రోజుల కాలంలో మండల పరిధిలో ఉన్న సోలెం వారి కుంటలో, మండల వ్యాప్తంగా ఉన్న చిన్న చెరువులలో, కుంటలలో మట్టిని జెసిబి యంత్రాలతో తరలిస్తూ క్యాష్ చేసుకుంటూ, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ఉన్న సంఘటనలపై,గత నాలుగు రోజులుగా పలు పత్రికలలో కథనాలు వస్తున్నా, అధికారులు స్పందించడం లేదని బయ్యారం మండల కేంద్రంలో భూభారతి రెవెన్యూ అవగాహన సదస్సు సందర్భంగా మండల కేంద్రంలో ఉన్న కోదండ రామ చంద్ర స్వామి ఫంక్షన్ హాలో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కి బయ్యారం ప్రెస్ క్లబ్ (348/2021), అధ్యక్షుడు సంకపల్లి సుమన్ రెడ్డి, క్లబ్ సభ్యులు కలిసి వివరించి,ఫిర్యాదు చేశారు.దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, మండలంలో మట్టి,ఇసుక మాఫియా పై విచారణ జరిపి దోషులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు అధ్యక్షులు మీడియాకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు పి సి డబ్ల్యూ రిపోర్టర్ కపిల్, దిశా రిపోర్టర్ ఇంద్రారెడ్డి,వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత శిక్షణా కార్యక్రమం ప్రారంభం....



చర్ల ఏప్రిల్ 26 (నిజం చెపుతాం) రాహుల్ విజ్ఞాన్ విద్యాలయంలో వేసవి సెలవుల్లో ఉచిత శిక్షణా కార్యక్రమం శనివారం ముఖ్య అతిథిగా హాజరైఎస్సై కేశవులు ప్రారంభించారు ఈ సందర్భంగా ఎస్సై కేశవులు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో రాహుల్ విజ్ఞాన విద్యాలయం ముందుకు వచ్చి కంప్యూటర్, కరాటే, క్రికెట్, వాలీబాల్,కుట్టు శిక్షణ పలు విభాగాలలో ఉచితంగా శిక్షణ ఇవ్వడం మంచి కార్యక్రమం అన్నారు ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడం పట్ల రాహుల్ విజ్ఞాన్ యాజమాన్యాన్ని అభినందించారు ఈ కార్యక్రమంలో రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం ప్రిన్సిపాల్ వర్మ. ఉపాధ్యాయులు పెద్దలు. విద్యార్థినీ విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# భూభారతి చట్టంపై అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్



ఏప్రిల్ 26 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధివైరా నియోజకవర్గ పరిధిలోని కొనిజర్ల మండలం భూ భారతి చట్టం అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతిథి గా పాల్గొన్న వైరా నియోజకవర్గం శాసన సభ్యులు మాళోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సమయంలో హామి ఇచ్చినట్లు గా ధరణి ని బంగాళాఖతంలో కలిపాం నూతనంగా భూ భారతి చట్టం తీసుకు వచ్చాం రైతులందరికి న్యాయ సేవ అందించబోతున్నాం కలెక్టర్ ఖమ్మం మజిమ్మిలా ఖాన్వైరా నియోజకవర్గంలో పట్టాలు లేని వారికి ఎంగ్జైమెంట్ సర్వే నిర్వహించి పట్టాలు ఇవ్వాలని అధికారులకు ఆదేశించిన రాందాస్ నాయక్గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి వలన ప్రజలు భయబ్రాంతులకు గురి అయ్యారు,ప్రాణాలు కొల్పోయారుధరణి వలన తరతరాలుగా సాగు చేసుకుంటూ అనుభవదారు కాలంలో ఉన్న వారు కనుమరుగు అయ్యారుగత కాంగ్రెస్ ప్రభుత్వం,రాజశేఖర్ రెడ్డి హయంలో అనుభవదారు కాలంలో ఉన్న వారికి మీ సేవ పాణి ద్వారా బ్యాంక్ లోన్లు ఇచ్చెవారు ప్రతి పేద రైతు గౌరవంగా బ్రతకాలనెదే ప్రజా ప్రభుత్వ ధ్యేయం సన్నబియ్యం,ఉచిత విద్యుత్,ఋణమాఫీ వంటి పధకాలు తెలంగాణ రాష్టంలో తప్ప ఏరాష్టంలో ఇవ్వడం లేదుసదస్సు అనంతరం వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతుల వద్ద నుండి అర్జీలు స్వీకరించిన రాందాస్ నాయక్తెలంగాణ రాష్ట ప్రభుత్వం రైతుల హక్కులు భద్రపరుచుట కొరకు,రైతుల మేలు కోరకు ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టం అవగాహన సదస్సు కార్యక్రమం కొనిజర్ల మండలం శ్రీ రామ కళ్యాణం మండపంలో నిర్వహించగా ఖమ్మం కలెక్టర్ ముజిమ్మిలా ఖాన్ తో కలిసి రైతులందరి హక్కులను భద్రపరిచేందుకు భూభారతి చట్టం తీసుకువస్తున్నామని ఈ చట్టం రైతులందరి హక్కులను సురక్షితంగా భద్రపరుచుతుంది అని,అనాధి కాలం నుండి సాగుచేసుకొంటూ పట్టాలు లేని వారందరికి ఎంగ్జైమెంట్ సర్వే నిర్వహించి పట్టాలు ఇస్తామని,గతంలో మీ సేవ పాణి ద్వారా బ్యాంక్ లోన్లు ఇప్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని,విఆర్వో వ్యవస్ధ తిసివేసి రైతులకు రెవిన్యూ కు మధ్య ఉన్న సంబంధాలు కేసిఆర్ తెంచి వెసారు అని,రైతులకు గుర్తు చేసి,నూతనంగా తీసుకు వస్తున్న భూ భారతి చట్టం ద్వారా రికార్డులో తప్పుల సవరణకు అవకాశం ఉంటుంది అని,పట్టా కలిగిన రైతులందరికి భూదాన్ కార్డులు ఇవ్వబోతున్నామని,పట్టాలో రైతు సర్వే నెంబర్ తో పాటు భూమి మ్యాప్ కుడా ఉండబోతుంది రైతులకు స్రృష్టం చేసారుఈ అవగాహన కార్యక్రమంలో రెవిన్యూ శాఖ అధికారులు,మండల రైతాంగం,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గోన్నారు.

# మోటాపురం శ్రీ వీరన్న స్వామివారి 8వ జాతర ప్రచార పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమము



నిజం చెపుతాం న్యూస్, మోటాపురం. ఏప్రిల్ 26 ( తోళ్ల గురునాథం పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ రిపోర్టర్) ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం మోటాపురం గ్రామంలో కొన్ని శతాబ్దాలుగా కొలువై ఉన్న శ్రీ వీరన్న స్వామి 8 వ జాతర సందర్భముగా గ్రామ పెద్దలకు వీరన్న స్వామి భక్తులకు మరియు గ్రామములోని వివిధ రాజకీయ పార్టీల నాయకులకు కార్యకర్తలకు మరీ ముఖ్యంగా గ్రామ యువకులకు తెలియజేయు సమాచారం. మన గ్రామస్తులందరి సహాయ సహకారాలతో 2013 లో ప్రారంభమైన శ్రీ వీరన్న స్వామి జాతర ఇప్పటి వరకు 7 సార్లు దిగ్విజయముగా జరుపుకొని ఈనెల 25, 26 మరియు 27 తారీకులలో 8 వ జాతర మహోత్సవం జరుపుకొనుటకు దేవాలయ కమిటీ నిశ్చయించినారు. ఈ సందర్భముగా మన గ్రామంలోని శ్రీ వీరన్న స్వామి, రామాలయ కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మరియు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు అందరూ కలిసి గౌరవ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారి చేతుల మీదుగా ప్రచార సామగ్రిని ఆవిష్కరింప చేసుకొని శనివారం సాయంత్రం నుంచి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించుకొనుటకు దేవాలయ కమిటీ మరియు గ్రామ పెద్దలు శుక్రవారం సాయంత్రం సమావేశమై నిర్ణయించడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మీకు తెలియజేయునది ఏమనగా 2013 సంవత్సరం లో మనం జాతర ప్రారంభించినప్పటి కంటే ప్రస్తుతం మన గ్రామ ప్రజలు, యువకులు మరియు విద్యార్థులు అనేక రకములుగా అభివృద్ధి చెంది, చుట్టుపక్కల మండలాలలోనే ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించు కొని చాలా సంతోషముగా ఉన్నాము. ఈ ఆనందకరమైన సమయంలో రెండు సంవత్సరాల కొకసారి మన గ్రామ బంధుజనం అందరి సమక్షంలో జాతర జరుపుకోవడం అత్యంత ఆనందకరం. ఈ గ్రామంలో ఉమ్మడిగా మనం చేసి అన్ని దైవ మరియు సామాజిక కార్యక్రమములు రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరి సహాయ సహకారాలతో దిగ్విజయముగా నిర్వహించుకొనుచున్నాము. అందులో భాగంగా 8వ జాతర మహోత్సవము కూడా మీ అందరి తోడ్పాటుతో ఘనంగా జరుగుతుందని విశ్వాసం ఉన్నది. చేయగలిగిన వారు చేయగలిగినంత సహాయ కార్యక్రమాలు స్వచ్ఛందముగా బాధ్యతలు తీసుకొని వివిధ కమిటీలలో భాగస్వాములు అవుతారని కోరుకుంటున్నాము. అదేవిధంగా గ్రామ పెద్దలు యువకులు కూడా మీ అమూల్యమైన సలహాలు ఇస్తూ ప్రత్యక్షంగా భాగస్వాములు కావాలని కోరుకొనుచున్నాము. ఒకరి అభిప్రాయాలను ఒకరు గౌరవిస్తూ నిర్మాణాత్మకమైన సలహాలను స్వీకరిస్తూ కమిటీ వారు తగు నిర్ణయాలు తీసుకోవాలని కోరుకుంటున్నాము. చుట్టుపక్కల గ్రామాల వారు మన గ్రామంలో ఏ విధమైన తప్పులు జరగవని సందర్భం వచ్చినప్పుడు గ్రామస్తులంతా ఏకమవుతారని పూర్తి విశ్వాసంతో మనకు సహకరించడం మన గ్రామానికి అందులో సభ్యులమైన మనందరికీ గర్వకారణం. మన గ్రామ ప్రజలు ప్రతి రంగంలో కూడా అనగా వ్యవసాయం, చదువులు, ఉన్నత విద్య కొరకు విదేశాలకు వెళ్లడం, ఉద్యోగాలు మరియు వివిధ రాజకీయ పార్టీలలో గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర మరియు జాతీయస్థాయిలో గుర్తింపు కలిగి ఉన్నారు. కావున ప్రతి ఒక్కరూ మనల్ని నిశితంగా గమనిస్తుంటారు అనే విషయాన్ని అందరూ గమనించాలి కావున ఈ సందర్భంగా తెలియజేయునది ఏమనగా సుహృద్భావ వాతావరణం లో చర్చలు చేయడం మంచి సూచనలు సలహాలు స్వీకరించి అమలు పరచడం ఎక్కువమంది గ్రామ ప్రజలను ముఖ్యముగా యువకులను భాగస్వామ్యం చేయడం వలన జాతర దిగ్విజయముగా జరుపుకుందాంము. ప్రస్తుత వ్యవసాయ పనులు, వాతావరణ పరిస్థితులు మరియు మిగిలిన సమయాన్ని దృష్టిలో పెట్టుకొని చేయగల కార్యక్రమాలను మాత్రమే నిర్వహించాలని కోరుకుంటున్నాము. ప్రతి జాతరకు ముందుగానే వచ్చి బాధ్యత తీసుకుని జాతర కార్యక్రమాలలో భాగస్వామిని అయ్యే నాకు వృత్తిరీత్యా ఏర్పడిన ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా మీతో ప్రత్యక్షముగా మాట్లాడే పరిస్థితి లేనందున సామాజిక మాధ్యమం ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. మనం గ్రామంలో ఐక్యమత్యంతో చేసే ఏ కార్యక్రమం అయినా దిగ్విజయమవడానికి మన గ్రామంలో కొలువైన హనుమంతుడు, శ్రీ రాముడు, సాయిబాబా, కుసుమ హరినాథ్ బాబా మరియు వీరన్న స్వామి ఆశీస్సులు సదా ఉంటాయని భావిస్తున్నాను

# సెలవులకు ఊరెళ్తున్నారా.. జరభద్రం

**- ఇండ్లకు తాళాలు వేసి దూర ప్రయాణాలు చేసేవారు పోలీస్ వారికి సమాచారం అందించండి :ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**




భద్రాచలం ఏప్రిల్ 26 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:వేసవి కాలం సెలవులు ప్రారంభంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు.ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు.ఇంటిని వదిలి దూర ప్రయాణాలు చేసే వారు ప్రమత్తంగాఉండాలని,ముందస్తుగాతగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు.వేసవి సెలవుల దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని,ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు.రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీని ముమ్మరం చేస్తున్నామన్నారు.ఈ విషయంలో జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అయన పలు సూచనలు చేశారు.దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా,ఫోన్ నెంబర్ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి.దీంతో వారి వివరాలను రిజిస్టర్లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇండ్ల పరిసర ప్రాంతాల్లో నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు.మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని మీ ఇంటి దగ్గర గల మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు చెప్పడం మంచిదన్నారు.విలువైన వస్తువుల సమాచారాన్ని,వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు.ఇంట్లో బంగారు నగలు,నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం.లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను తమ వెంట తీసుకెళ్లాలి.బ్యాగుల్లో బంగారు నగలు,డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గర పెట్టుకోవాలని సూచించారు.ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభం.కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా సీసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంటూ అనుమానాస్పద,కొత్త వ్యక్తుల కదలికలపై డయల్ 100 నకు ఫోన్ చేసి సమాచారం అందించాలి.

# వరద కాలువ నిర్మాణం కోసం భూసేకరణ

**- స్థలాన్ని పరిశీలించిన తహసిల్దార్, రైల్వే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్**




బోనకల్, ఏప్రిల్ 26. నిజం చెపుతాం:బోనకల్ మండల జిపి గ్రామము శివారులో , జిల్లా పరిషత్ హై స్కూల్ దగ్గర రైల్వే లైన్ వెంబడి 18 1/2 గంటలు భూమిని, గుర్తించారు, భూమి యొక్క రైతు నిమ్మగడ్డ పుల్లారావు, తన వ్యవసాయ భూమిలో మూడో రైల్వే లైను వరద కాలువ నిర్మాణం కోసం భూసేకరణ ప్రదేశాన్ని గుర్తించారు, తాసిల్దారు అన్ని శెట్టి పున్నం చందర్ , రైల్వే శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రశాంత్ కుమార్, గిరిధవర్ మైథిలి, మండల రెవిన్ ఇన్స్పెక్టర్,కృష్ణమూర్తి మండల సర్వేయర్,అట్టి భూమి సేకరణ కొరకు ప్రతిపాదనలు రెవెన్యూ డివిజనల్ అధికారి ,ఖమ్మం సమర్పించడం జరుగును

# సారు లేడు, పోయే లోడు పోతుంది వచ్చే లోడు వస్తుంది

**- కానిస్టేబుల్ ఎదురైతే, వెయ్యి రూపాయలు ఇచ్చేయ్**
**- పడమర తండా, కాకరవాయి,**
**- ఇసుక మాఫియా ఓనర్ల ముచ్చట్లు**





పాలేరు ఏప్రిల్ 26 నిజం చెపుతాం న్యూస్,,తిరుమలాయపాలెం మండలంలో జోరుగా నడుస్తున్న ఇసుక మాఫియా, రైతుల పొలాల నుండి, ఇష్ట రాజ్యాంగ వారి మాఫియా కొనసాగుతుంది మమ్ముల ఆపేవాడు ఎవరు, మాకు ఎదురొచ్చే వారు ఎవరు, అంటూ చెలరేగుతున్న ఇసుక మాఫియా, ఏ మండలాలల్లో నడవని విధంగా, మన తిరుమలాయపాలెం మండలంలో జోరుగా కొనసాగుతుంది, రాత్రిపూట పడమర తండా, హైదరా సాయి పేట, ఆకేరు వాగులో జోరుగా నడుస్తుంది, వారి వెనకాల ఎవరున్నారు,అధికారుల కను సైకతో నడుస్తుందా, రాజకీయ నాయకుల అండతో నడుస్తుందా, ఉదయం తెల్లవారుజామున నాలుగు గంటలకు మొదలుకొని, రాత్రిపూట 12 గంటలు దాకా కొనసాగుతున్న కాకరవాయి ముజాహిద్ పురం, పాలేరు వాగు లుడు పోయేదాకా వదలం, ఎన్ని కేసులు పెట్టినా ఎంత ఫైన్ రాసిన కట్టుకుంటూ పోతాం,మాఫియా విషయంలో తగ్గేదే లేదు అంటున్న కాకరవాయి ముజాహిద్ పురం ఓనర్లు, అసలు వీరి వెనకాల ఎవరున్నారు, అధికారులకు కాకరవాయి ఇసుక మాఫియా ఓనర్లకు, పొతేంటి, అధికారులు వస్తున్నరని విషయం వారికి ఎలా తెలుస్తుంది, వారి మధ్య వీరి మధ్య బంధం ఏమిటి, తిరుమలాయపాలెం మండలంలో అధికారులకు ఇసుక మాఫియాకు పొత్తి ఏంటి, అసలు మండలంలో ఏం జరుగుతుంది, లబోదిబో మొత్తుకుంటున్న ఇతర ఇసుక మాఫియా ఓనర్లు,

# కృషికి దక్కిన ఫలితం

**- గంజాయి నిర్మూలనలో ఎస్సై విజయలక్ష్మి మార్క్**



భద్రాచలం ఏప్రిల్ 26 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:రివార్డు తో అభినందించిన డిజిపి,తెలంగాణ వ్యాప్తంగా 65 మంది పోలీసులు ఎంపికభద్రాద్రి జిల్లా నుంచి 35 మంది పోలీసులు ఎంపిక ఎంపికైన వారిలో ఒకే ఒక్క మహిళా పోలీసు అధికారిణి విజయలక్ష్మి,భద్రాచలం పట్టణంలో ఎస్సై -1 గా విధులు నిర్వహించిన. జి.విజయలక్ష్మికు అరుదైన గౌరవం లభించింది. మూడు రాష్ట్రాలకు అనుబంధమైన భద్రాచలం చెక్ పోస్టు మీదుగా గంజాయి తరలి వెళ్లకుండా అరికట్టడంలో తన ప్రతిభ చాటారు. విజయలక్ష్మి కృషికి గాను పోలీస్ శాఖ డిజిపి రివార్డుతో అభినందించారు. రివార్డుకు మొత్తం 65 మంది పోలీసు అధికారులు ఎంపికవగా.... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి 35 మంది పోలీసు అధికారులు ఎంపికయ్యారు.అందులో కేవలం ఒకే ఒక్క మహిళ పోలీస్ అధికారిణి విజయలక్ష్మి మాత్రమే ఉండడం విశేషం.

# పహల్గాం ఉగ్ర దాడి పై.. నిరసన ర్యాలీ..






**- హిందూ ముస్లిం భాయి భాయి.. నినాదాలు**

చర్ల ఏప్రిల్ 26 (నిజం చెపుతాం) పహాల్గామ్ లో హిందువులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపి చంపిన ఘటనను నిరసిస్తూ చర్లలో భారీ ఎత్తున శాంతియుత ర్యాలీ శనివారం జరిగింది ఆయిల్ బంక్ అభయాంజనేయ స్వామి ఆలయం నుండి ర్యాలీ భారీ ఎత్తున నిర్వహించారు ర్యాలీలో కాశ్మీర్ బెంగాల్ లో హిందువులపై జరుగుతున్న మతాన్మోద ఉగ్రవాదం నరమేధం అత్యాచారాలను తీవ్రంగా ఖండించాలని హిందూ ముస్లిం భాయి భాయి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఈ శాంతియుత ర్యాలీలో వివిధ గ్రామాల నుండి హిందువులు ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ జన్మదిన వేడుకల

భద్రాచలం ఏప్రిల్ 26 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచల నియోజకవర్గ ప్రజలందరికీ సుపరిచితుడు, సౌమ్యుడు అఖిల భారత కాంగ్రెస్ పార్టీ భద్రాచల నియోజకవర్గ అధ్యక్షుడు సరెళ్ళ నరేష్, జన్మదినం సందర్భంగా స్థానిక సరోజినీ వృద్ధాశ్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో కేకును కట్ వేడుకలనునిర్వహించారు.అనంతరంపార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఆశ్రమంలోనివృద్ధులకు,వికలాంగులకుఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆశ్రమంలో ఉన్నటువంటి పెద్దలందరూ,ఆశ్రమ నిర్వాహకులు జన్మదినం జరుపుకుంటున్న సరెళ్ళ నరేష్, దీవెనలు ఆశీస్సులు తెలియజేశారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్,భద్రాచల మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్,మాట్లాడుతూ.యూత్ కాంగ్రెస్ వ్యవస్థ నుంచి శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కొనసాగుతూ కాంగ్రెస్ పార్టీకి ఎనలేని విశేషమైన సేవలు అందిస్తూ, కాంగ్రెస్ పార్టీలో ప్రతి ఒక్కరితో సఖ్యతగా

# పెహల్గామ్ టెర్రరిస్ట్ దాడికి బాధ్యత వహిస్తూ ప్రధానమంత్రి, కేంద్ర హెూం మంత్రి వెంటనే రాజీనామా చేయాలి

**- వేజెండ్ల సాయికుమార్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు**



ఖమ్మం, ఏప్రిల్ 26 .నిజం చెపుతాంజమ్మూ కాశ్మీర్ లోని పెహల్గాం లో ఈనెల 22వ తేదీన టెర్రరిస్టుల కాల్పుల్లో చనిపోయినటువంటి అమాయకులైన పర్యాటకుల మృతికి బాధ్యత వహిస్తూ ప్రధానమంత్రి మోడీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షాలు వెంటనే రాజీనామా చేసి తమ నిబద్ధతను చాటుకోవాలని, లేనిపక్షంలో యావత్ దేశానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ భద్రత లోపాలను కపిపుచ్చుకోవటానికి మీడియాను అడ్డం పెట్టుకొని ఈ దేశంలో మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారని, పెద్దపెద్ద కార్పొరేట్ కంపెనీలకి దేశ సంపదను దోచిపెడుతున్న మోడీ ప్రభుత్వం కేంద్రంలో బడ్జెట్ లేదు అనే నెపంతో గత నాలుగు సంవత్సరాల నుండి ఆర్మీ రిక్రూట్మెంట్ నిలిపివేశారని, సరిహద్దుల్లో సైనికుల కొరత వల్లనే ఈ దాడి జరిగిందని, సమయానికి సైనికులు అక్కడ ఉండి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని సాయి అన్నారు. ఇంత పెద్ద దాడి జరిగే వరకు కేంద్ర నిఘా వ్యవస్థలు ఏమి చేస్తున్నాయని, ఇది ముమ్మాటికీ నిఘా మరియు భద్రత లోపమేనని, ఇకనైనా కేంద్ర ప్రభుత్వం మేలుకొని ఇటువంటి పరిణామాలు పునరావృతం కాకుండా చూసుకోవాలని వేజెండ్ల సాయికుమార్ అన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలలో కరిపే ప్రవీణ్ వంజరి ఏర్పాటుచేసిన బీఆర్ఎస్ రంగు కుర్తాల పంపిణీ

**- ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 26 (నిజం చెపుతాం) బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలలో భాగంగా హెచ్ బీ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ గ్రౌండ్లో డివిజన్ మాజీ అధ్యక్షులు కరిపే ప్రవీణ్ వంజరి ఏర్పాటుచేసిన బీఆర్ఎస్ రంగు కుర్తాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో 100 మంది కార్యకర్తలకు కుర్తాల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ రంగు కుర్తాలు పంపిణీ చేయడం మంచి కార్యక్రమం అంటూ ప్రవీణ్ ని అభినందిస్తూ, రేపటి చలో వరంగల్ బహిరంగ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, గంధం నాగేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడికి నిరసనగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ,




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 26 (నిజం చెపుతా%శీ%)మేడిపల్లి మండలం పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉప్పల్ బస్ డిపో ఎదురుగా పహల్గాంలో ఉగ్రవాదులు మారణకాండనకు నిరసనగా మేడిపల్లి మండల సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రచ్చ కిషన్ జె లక్ష్మిలు మాట్లాడుతూ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని . మతం పేరిట మారణ హెూమం చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలన్నారు. అమాయక ప్రజల ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని. వారి ఆత్మలకు శాంతి కలగాలని గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరారు. ఉగ్రవాదం పిరికిపంద చర్యని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఐ పార్టీ మండల కౌన్సిల్ సభ్యులు కే ప్రమీల, సిహెచ్ మాధవి, బాపరాజు, భూతం అయిలయ్య, కనకయ్య, కొమరయ్య, ఇస్తారీ, మహేశ్వరి, బొందయ్య, జి నాగరాజు, నర్సమ్మ, లక్ష్మమ్మ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి మాజీ ఎమ్మెల్యే గారి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి ఏప్రిల్ 26(నిజం చెపుతాం)నారాయణఖేడ్ నియోజక వర్గం శంకరంపేట్ (అ) మండలం కొత్తపేట్ తాజా మాజీ సర్పంచ్ శంకరయ్య , పరమేశ్వర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో శుక్రవారం రోజు సుమారు 100 మంది కాంగ్రెస్ పార్టీ నుండి బిజెపి పార్టీ నుండి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని పాలనతో విసిగిపోయి ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఎమ్మెల్యే గారిని అడిగితే మా ప్రభుత్వంలో దేనికి గ్యారెంటీ లేదు అని చెప్పడంతో ఈ ప్రభుత్వమే గ్యారెంటీ లేదు ఎవరికి గ్యారెంటీ లేదు అని నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే ఈ కాంగ్రెస్ పార్టీపై చేస్తున్న వీరోచిత పోరాటానికి ఆకర్షితులై గులాబీ కండువా కప్పుకొని బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని గులాబీ కండువా కప్పి మాజీ ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించార ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రమేష్,మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సురేష్ గౌడ్, సీనియర్ నాయకులు సుభాష్, పరమేశ్వర్ రెడ్డి, సాయి రెడ్డి, సాయిలు, శ్రీనివాస్, సంగయ్య మొగులయ్య రాములు, శంకర్, గోపాల్, ఎల్లయ్య, నర్సింలు, పోచయ్య, రమేష్, సత్యం బీరప్ప, విట్టల్ తదితరులు ఉన్నారు.

# ఉప్పల్ డివిజన్ లో చలో వరంగల్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 26 (నిజం చెపుతాం) ఉప్పల్ డివిజన్ లో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు రూపొందించిన పోస్టర్ ను ముఖ్య అతిథి గా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ జాతర కు నారాయణఖేడ్ గులాబీ సైనికులు భారీగా తరలి వెళ్దాం

**మండల పార్టీ అధ్యక్షుడు కుమ్మరి పరమేష్:-**



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి ఏప్రిల్ 26(నిజం చెపుతాం)నేడు వరంగల్ లో బిఆర్ఎస్ రజతోత్సవ పండుగ పార్టీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 27న ఆదివారం రోజున సాయంత్రం జరగనున్న రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని నారాయణఖేడ్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కుమ్మరి పరమేశ్ అన్నారుశనివారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో మాట్లాడుతూనేడు వరంగల్ లో జరగబోయే రజతోత్సవ సభకు నారాయణఖేడ్ నియోజక వర్గం నుండి బిఆర్ఎస్ కార్యకర్తలు గులాబి సైనికులు చీమల దండుల కదలి రావాలని ఆయన కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. తెలం గాణ రాష్ట్ర నలుమూలల నుండి బిఆర్ ఎస్ అభిమానులు భారీ ఎత్తున హాజరవు తున్నారని అన్నారు. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలన పై ప్రజలు విశ్వాసం కోల్పోయారని, రేవంత్ సర్కార్ పరిపాలనపై ప్రజలు విసుగు చెందారని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ లేని లోటును ప్రజలు గుర్తించారని,రాష్ట్రంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా బిఆర్ఎస్ పార్టీ విజయ దుందిబి మోగిస్తుదాని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు పూర్తిగా రైతు రుణమాఫీ చేయలేదని,రైతు భరోసా ఇవ్వలేదని,కళ్యాణ లక్ష్మి ,తులం బంగారం, అని పతకాల పేరు చెప్పి ప్రజలకు మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దే అన్నారు.రాష్ట్రంలో ఎక్కడా కూడా ప్రజలకు ఇచ్చిన హామీలు దాఖలాలు లేవని, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ అని చెప్పి ప్రస్తుతం ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా కాలం ఎల్ల తీస్తున్నారని అన్నారు .గత పది సంవత్సరాల కెసిఆర్ కాలంలో ఎంతో అబివృద్ధి జరిగింది అని అన్నారు బిఆర్ఎస్ పరిపాలనలో ప్రజలు రైతులు సుఖసంతోషాలతో ఉన్నారన్నారు.ప్రతి నిత్యం ప్రజల కోసం,రైతుల కోసం ఆలోచించిన మనసున్న నాయ కులు కేసీఆర్ మాత్రమేనని గుర్తు చేశారు. వరంగల్ లో జరగబోయే బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు నారాయణఖేడ్ నియోజక వర్గ నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.

# చిల్కానగర్ డివిజన్లో సుమారు 50 లక్షల తో పలు అభివృద్ధి కార్యక్రమాలు

– ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ బన్నాల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 26 (నిజం చెపుతాం)చిల్కానగర్ డివిజన్లో సుమారు 50 లక్షల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా విచ్చేసి శంకుస్థాపన చేసిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లోని సాయిరాం నగర్ కాలనీలో నూతన సీసీ రోడ్డుకు శంకుస్థాపన అదేవిధంగా కుమ్మరి గ్రేవియార్డు ప్రారంభోత్సవము చేయడం జరిగింది, డివిజన్లో ఇప్పటివరకు సుమారు 90 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని ప్రణాళిక బద్ధంగా ఎలక్షన్ లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు డి ఈ వెన్నెల గౌడ్ ఏఈ రాధిక వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు , సాయిరాం నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కుమ్మరి సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రజితోత్సవ సభకు ఆహ్వానం పలుకుతూ ఇంటింటికి బొట్టు కార్యక్రమం, కార్పొరేటర్ బన్నాల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఏప్రిల్ 26 (నిజం చెపుతాం) బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభకు కుటుంబ సమేతంగా రావాలని ఇంటింటికి బొట్టు కార్యక్రమంలో భాగంగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున కుమ్మరి కుంట లో ఇంటింటికి బొట్టు పెట్టి కుటుంబ సమేతంగా వరంగల్లో జరగబోయే రజితోత్సవ సభకు ఆహ్వానించడం జరిగింది .అనంతరం కాలనీ సభ్యులు మాట్లాడుతూ కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని స్వచ్ఛందంగా మేమందరం కుటుంబ సమేతంగా పిల్లాపాపలతో కలిసి వరంగల్లో జరగబోయే రజితోత్సవ సభకు పెద్ద ఎత్తున బయలుదేరి వస్తామని ఎంతో సంతోషంగా చెప్పడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే కార్పొరేటర్ తో కలిసి కాలనీ సభ్యులు కేక్ కట్ చేసి 25 వసంతాలు పూర్తి చేసుకున్న టిఆర్ఎస్ పార్టీకి శుభాకాంక్షలు తెలుపుతూ జై తెలంగాణ జై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉప్పల్ మినీ శిల్పారామములో సాంస్కృతిక కార్యక్రమాలు







మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 26 (నిజం చెపుతాం) ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం శ్రీ అంజనా నాట్యాలాయ గురువు సాయి శ్రీ శిష్య బృందం చే భరతనాట్య నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. నాట్య సుధా, పుష్పాంజలి, విష్ణు స్తుతి, పలుకే బంగారమాయెనా, లక్ష్మి అష్టకం, చక్కని తల్లికి, ముద్దుగారే యశోద, శ్రీమన్నారాయణ, అదిగో అల్లదిగో, ఇదిగో భద్రాద్రి, నటేశ కౌతం, రాజా రాజేశ్వరి స్తోత్రం, రామ కోదండ రామ , శ్రీ విఘ్న రాజాం భజే, మొదలైన అంశాలను కళాకారులూ అదితి, జాహ్నవి, సుధీక్ష, వర్షిణి, మాన్యశ్రీ, అక్షర, భావన, రిషిక, అనన్య, ఆకాంక్ష, అంజనీ, వైనవి, వార్షిత, హర్షిత, శ్రీనిధి, కనిష్క మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# ఉగ్ర దాడిని ఖండిస్తూ నర్సింగ్ రావు పల్లిలో కొవ్వొత్తులతో నిరసనలు

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం( నిజం న్యూస్) ఏప్రిల్ 26నిజాంసాగర్ మండల కేంద్రంలో నర్సింగ్ రావు పల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి 9 గంటల సమయంలో ఉగ్ర దాడిని కఠినంగా ఖండిస్తూ నర్సింగ్ రావు పల్లి హిందూ సంఘాల ఆధ్వర్యంలో జరుపుకున్న జమ్మూ కాశ్మీర్ లోని వహల్గావ్ వద్ద హిందూ పర్యాటకులపై పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద దాడిని ఖండిస్తూ నర్సింగ్ రావు పల్లి గ్రామ హిందూ సంఘాల తరపున కోమటి సతీష్ కుమార్ మాట్లాడుతూ హిందుత్వం ఏకం కావాలని ఐక్యమత్యంతో పోరాడాలని భారతమాతకు జై అని అంటూ మరియు పాకిస్తాన్ తో యుద్ధమే వస్తే ప్రతి ఒక్క ఇంటి నుండి యువకుడు రాగలరని యుద్ధానికి సిద్ధంగా ఉన్నామని పాకిస్తాన్ మీద భారత ప్రజలు ఏకంగా ఐక్యమత్యంతో దాడి చేయడానికి సిద్ధంగా ఉన్నామని పాకిస్తాన్ పౌరులను ఇండియా వదిలిపెట్టి వెంటనే పోవాలని లేదంటే కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వానికి కోరారు ఘాటు వాక్యాలు పాకిస్తాన్ మీద నిప్పులు చెరిగారు మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ బిజెపి పార్టీ కార్యకర్తలు బి ఆర్ ఎస్ పార్టీ యువకులు గ్రామంలో మూడు పార్టీలు ఏకమై దేశం కోసం దేనికైనా సిద్ధంగా ఉన్నామని ఆ పార్టీల పెద్దలు గ్రామ ప్రజలు యువకులు పెద్దలు ఉగ్రదాడిలో మరణించిన పౌరులకు ఐదు నిమిషాలు మౌన వ్రతం పాటించారు

# లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో బియ్యం కిరాణం సరుకులు కూరగాయలు నెలకు సరిపోను పంపిణీ




నెరేడుచెర్ల ఏప్రిల్ 26 నిజం చెపుతాం న్యూస్:లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జీలకర్ర రామస్వామి మాట్లాడుతూ శ్రీ వల్లూరి శ్రీనివాసరావు గారి కూతురు జన్మదినమును పురస్కరించుకొని నిరుపేద కుటుంబం అయినా మున్సిపాలిటీ పరిధి రామాపురం లోని షత్తిపాటి బాలస్వామికి తాను సంపాదించు కొన్న ఆదాయంలో కొంత నిరుపేదలకు సహాయం చేయాలని ఆలోచన తో బియ్యము కిరాణం సరుకులు కూరగాయలు 2500 రూపాయల విలువ గల నెలకు సరిపోను పంపిణీ చేసినారు లయన్స్ క్లబ్ అనేది సేవే మార్గముగా విద్యకు వైద్యానికి నిరుపేద కుటుంబాలకు సహాయం చేయడంలో ముందు వరుసలో ఉ ంటుంది దాత అయినవల్లూరి శ్రీనివాసరావు గారి కుటుంబానికి ప్రత్యేక శుభాకాంక్షల ఈ కార్యక్రమానికి హాజరైన గౌరవ లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి బోన గిరి అంజయ్య చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి కొప్పుల రంగారెడ్డి కీత కనకయ్య చిత్రం విశ్వనాథ్ బసవ కోటేశ్వరరావు మూలగుండ్ల వెంకట్ రెడ్డి చిలక రాజు శ్రీనివాస్ బండి బుద్ధ రెడ్డి గార్లు పాల్గొనినారు

# తుంగతుర్తి లో సన్నవడ్ల కోలుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలి

**- ఆదర్శ రైతుల రాష్ట్ర అధ్యక్షులు కసిరబోయిన లింగయ్య యాదవ్**



తుంగతుర్తి ఏప్రిల్ 26 నిజం చెపుతాంతుంగతుర్తి మండల కేంద్రంలో ఏదో ఒక గ్రామంలో సన్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రభుత్వం ప్రారంభించాలని ఆదర్శ రైతుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కసిరబోయిన లింగయ్య యాదవ్ కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి మండలం లో సన్న వడ్ల కొనుగొలు కేంద్రం లేకపోవడం మూలంగా సన్నవడ్లు పండించిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు ఒకపక్క ప్రభుత్వం సన్న వడ్లు పండించండి బోనస్ ఇస్తామని పేర్కొంటూ మరోపక్క తుంగతుర్తి మండలం లో సన్న వడ్ల కొనుగోలు కేంద్రం లేకపోవడం చాలా బాధాకరమన్నారు మండలంలో సన్న ఒడ్లు పండించిన రైతులు పక్క మండలమైన మద్దిరాల కేంద్రానికి తీసుకువెళ్లటం అనేది రైతులకు చాలా వ్యయ ప్రయాసలతో కూడుకున్నదని దాదాపు 20 కిలోమీటర్లు మద్దిరాలకు వెళ్లడం అక్కడ పండించిన వడ్లను తూర్పాల పట్టడం మ్యాచర్ వచ్చేంతవరకు ఎండబెట్టడం చాలా సమస్యలతో కూడుకున్న పని కాబట్టి అధికారులు దీనిపై సత్వరమే స్పందించి తుంగతుర్తి మండలం లో రావులపల్లి వెంపటి గొట్టిపర్తి ఎన కుంట తండా మానాపురం తూర్పు గూడెం ఈ విలేజ్ మధ్యలో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా అధికారులను కోరుకుంటున్నామన్నారు

# మేడే కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం: శీతల రోషపతి



హుజూర్ నగర్ ఏప్రిల్ 26 నిజం చెపుతాం న్యూస్ ప్రపంచ కార్మిక వర్గానికి పండగ రోజు మేడే ఒకటో తేదీన 1857 సంవత్సరం అమెరికాలోని చికాగో నగరంలో 12 గంటల నుండి 15 గంటలు వెట్టి చాకిరి చేయిస్తున్న శ్రమ దోపిడి దారులకు పని వ్యతిరేకంగా 8 గంటలు పని విధానం కొరకు జరిగిన పోరాటంలో బూర్జువా ప్రభుత్వం జరిపిన కాల్పుల్లో అమరులైన కార్మిక వర్గానికి గుర్తుగా చేసుకోవటమే మేడే అని టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి గుర్తు చేసినారు. హుజూర్నగర్ లో పరిశ్రమ ప్రాంతం కార్మికులతో మాట్లాడుతూ ఆరోజు జరిగిన పోరాట 160 సంవత్సరాలు అవుతున్న ప్రపంచవ్యాప్తంగా ముఖ్యంగా భారతదేశంలో శ్రమ దోపిడీ ఇంకా జరుగుతూనే ఉ ందని కష్టాన్ని తగ్గ ఫలితం ఇవ్వటంలో పరిశ్రమ యాజమాన్యం ముందుకు రాకపోవడం పరిశ్రమల మీద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం హాజమాసి లేకపోవటంతో కనీస వేతనం 26,000 ఇవ్వకపోవడం శ్రమను దోచుకుంటున్నారని అన్నారు. మే 1వ తేదీన జరిగే మేడే ప్రదర్శనలు అన్ని వర్గాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సీనియర్ నాయకులు గుండెపోయిన వెంకన్న యాదవ్ బాబు రామయ్య వెంకన్న మనీ స్వరూప తదితరులు పాల్గొన్నారు

# జైబాపూ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం



నెరేడుచెర్ల ఏప్రిల్26 నిజం చెపుతాం న్యూస్: జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ప్రజాస్వామ్య పరిరక్షణ భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు ఈరోజు నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని ఒకటి రెండు ఎనిమిదో1,2,8, వ వార్డులలో జరిగిన రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమంలో వార్డులలో పాదయాత్ర కార్యక్రమం చేపట్టి ప్రజాస్వామ్య పద్ధతిలో భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే దాంట్లో ప్రజలను చైతన్యపరిచి బిజెపి టిఆర్ఎస్ పార్టీలో భారత రాజ్యాంగం పట్ల ప్రజాస్వామ్యం పట్ల అవలంబిస్తున్న నిరంకుశ వైఖరిని ఎండగడుతూ కాంగ్రెస్ పార్టీ భారతదేశాల స్వాతంత్రం వచ్చిందని అలాగే తెలంగాణ కూడా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని తెలియజేస్తూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని బిజెపి వాళ్లు టిఆర్ఎస్ వాళ్లు చేసినా వాక్యాలను ఖండిస్తూ వాడ వాడలా పాదయాత్రలు చేస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈ కార్యక్రమం కోఆర్డినేటర్ కోణతం చిన్నవెంకట రెడ్డి గారు తెలియజేసినారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మార్కెట్ డైరెక్టర్ మచ్చ శ్రీనుమాజీ కౌన్సిలర్లు నాగయ్య కాంగ్రెస్ నాయకులు పాండు నాయక్ శ్రీనివాస్ రెడ్డి కృష్ణమూర్తి కాసాని సైదులు లింగారెడ్డి రెడ్డి చిన్న సైదులు రంగారెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యకాసులు ఇస్తియాక్ కొప్పుల శ్రీను చింతలచెరువు సైజులు వీరబాబు కార్తీక్ నాగేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం




గరిడేపల్లి ఏప్రిల్ 26 (నిజం చెపుతాం) గరిడేపల్లి మండల పరిధిలో ఉన్న గార కుంట తండా గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శనివారం రోజు జరిగిన ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు నాగేశ్వరరావు విద్యా కమిటీ చైర్మన్ గుగులోతు శాంతి ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బడి ఈడు పిల్లల్ని బడిలో చేర్పించాలని మనఊరు మనబడి అనే సంకల్పంతో గ్రామంలో ఇంటింటికి తిరిగి పాఠశాల బలోపితం కొరకు గ్రామస్తులు సహకరించాలని వారు కోరారు. ప్రాథమిక పాఠశాలలో నాణ్యమైన విద్య నాణ్యత మైన మధ్యాహ్న భోజనం నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు నరేందర్ నాయక్, సందీప్ నాయక్, ప్రవీణ్ కుమార్, రవి, రాజు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భూవివాదాల పరిష్కారానికే భూభారతి




ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ సి, నారాయణ రెడ్డి
షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్ నగర్ ఏప్రిల్ 26 (నిజం చెపుతాం )బీ రైతుల సంక్షేమాభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టం తీసుకువచ్చిందని జిల్లాకలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. భూ వివాదాల సమస్యలపరిష్కారానికి భూభారతిచట్టం ఎంతగానో దోహదపడుతుందని ఆయన అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలో శనివారం భూభారతి చట్టం 2025పై అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక ఆర్డీవో ఎన్ఆర్ సరిత అధ్యక్షతన జరిగిన సమావేశానికి కలెక్టర్ సి.నారాయణరెడ్డితోపాటు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ హాజరైనారు. ఈసందర్భంగా రైతులనుద్దేశిస్తూ కలెక్టర్ నారాయణ రెడ్డి ప్రస్తుతం వివరిస్తున్నారు. నూతన చట్టం భూభారతి గురించి క్లుప్తంగా వివరించారు. చట్టం అందులోని అంశాలపై వివరించారు. ప్రజలకు ఎలాంటి భూవివాదాలకు తావులేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజ మాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం పలు కొత్త అంశాలను పొందుపరుస్తూ ఆర్ఆర్ చట్టాన్ని తెచ్చిందన్నారు, ధరణి స్థానంలో కొత్తగా భూభారతి చట్టం అమలుచేస్తున్నట్లు తెలిపారు. భూభారతి 2025 చట్టంలో 23 సెక్షన్లు, 18 నిబం ధనలున్నాయని తెలిపారు. ప్రభుత్వం ఆధార్ తరహాలో భవిష్యత్తులో భూమికి సంబంధించి సర్వే చేసి కొలతలు, హద్దులవంటి సమగ్రమైన వివరాలతో తీసుకురాబోతుందని పేర్కొన్నారు. భూముల రికార్డుల్లో ఏదైనా తప్పులు జరిగి ఉంటే ఈచట్టం ద్వారా సవరణకు అవకాశం కల్పించబడిందన్నారు. భూమి రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ కుముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారుచేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఎకరాకు రూ.2500 మ్యూటేషన్ రుసుము ఉ ంటుందన్నారు. ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న సాదా బైనామాల పరిష్కారం ఈచట్టంద్వారా వేగవంతం కావడంతోపాటు, వారసత్వ భూముల మ్యూటేషన్ను గడువులో పూర్తిచేయడం, హక్కుల సంక్రమణను అధికారికంగా నమోదు చేయడం ద్వారా వ్యవస్థ మరింత బలోపేతం, నిబద్ధతతో పని వేస్తుందని కలెక్టర్ తెలిపారు. భూసమస్యల వరి ష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రైతులకు న్యాయబద్ధమైన మార్గం కల్పిస్తోందని తెలిపారు. ఇంటిస్థలాలు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డులతో వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడంతోపాటు, భవిష్యత్తులో పేద రైతులకు ఉచిత న్యాయసహాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణను శాస్త్రీయంగా చేస్తూనే, మోసపూరితంగా పొందిన ప్రభుత్వ భూములపై పట్టాలను రద్దుచేసే అధికారం ఈ చట్టంద్వారా కల్పించబడిందని, భూభారతి రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారంగా నిలుస్తోందని పేర్కొన్నారు. గ్రామాల్లో మండల వ్యవసాయాధికారుల సహకారంతో రైతువేదికల వద్ద రెవెన్యూ సదస్సులు నిర్వహించి, ఈచట్టంపై అవగాహన కార్య క్రమాలు చేపడతామని, భూసమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టంపై అవగాహనను ఏర్పర్చుకోవాలని, దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. సదస్సులో రైతులు అడిగిన సందేహాలను కలెక్టర్ నివృత్తిచేశారు. కార్యక్రమంలో స్థానిక నేతలు సుదర్శన్ గౌడ్, వైస్ చైర్మన్ డోలి రవీందర్, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, తాసిల్దార్ రవీందర్ రెడ్డి, ఎంపీడీవో అరుంధతి, వీరముని దేవేందర్, రఘునాయక్, అంబటి ప్రభాకర్, ఎల్లారం శేఖర్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, అధికారులు, స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. సమావేశం ఇంకా కొనసాగుతోంది మరి కాసేపట్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రసంగిస్తారు..

# సీఎం సహాయనిది పేద ప్రజలకు వరం



రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గ్యార నరసింహ..

మాడ్గుల ఏప్రిల్ 26(నిజం చెపుతాం): ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు ఆపద సమయంలో కార్పొరేటర్ వైద్యం చేయించుకోవడానికి బాసటగా బాసటగా నిలుస్తుందని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గ్యార నరసింహ అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పారదర్శకంగా కార్పొరేట్ వైద్య చికిత్స నిమిత్తం బీదవారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉ పాధ్యక్షులు గ్యార నరసింహ అన్నారు.సుద్దపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి మాజీ ఎంపీపీ సూదిని రాంరెడ్డి.కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి. రంగారెడ్డి జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లు గౌడ్ ల సహకారంతో సుద్ధపల్లి గ్రామానికి చెందిన మురుపోజు మాధవ చారికి రూ. 60.000/,కొప్పుల రజిత కు రూ 20.000/, మాధవి కి రూ. 24.000/, గజ్జ అండాలు కి రూ. 60.000/, కొప్పుల శ్రీనుకు రూ.24.000 చెక్కులు మంజూరు అయినట్లు చెప్పారు. మంజూరైన చెక్కులను బాధిత కుటుంబాలకు శనివారం గ్రామంలో అందజేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు గొరై. ఓంప్రకాష్ రెడ్డి.దేవరకొండ శ్రీనివాస్. కొప్పుల స్వామి గౌడ్ మరియు ఐలబోయిన. మల్లేష్ యాదవ్. ఏటేల్లి ఈదయ్య తదితరులు పాల్గొన్నారు

# డాక్టరెట్ పట్టాను అందుకున్న మానస క్యాటరింగ్ నిర్వాహకులు



హనుమ నాయక్ రాథోడ్...

మాడ్గుల ఏప్రిల్ 26 (నిజం చెపుతాం):శనివారం తమిళనాడు రాష్ట్రం హెూసూర్ పట్టణం ఫార్చున్ హెూటల్ లో జరిగిన ఏషియన్ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు నిర్వహించిన కార్యక్రమంలో నేనావత్ హనుమాన్ నాయక్ మాజీ సర్పంచ్ నర్సంపల్లి, మానస క్యాటరర్స్ సంస్థ యజమానికి ఫుడ్ సర్వీస్ అండ్ మేనేజ్మెంట్ సేవలు అందించినందుకు గాను వారికి గౌరవ డాక్టరేట్ పట్టాను అందించి గౌరవించినట్లు ఆయన చెప్పారు.గత కొన్ని సంవత్సరాలుగా పేద ప్రజలకు సామాజిక సేవతో పాటు గత విపత్కర కరోనాకాలంలో వేల మందికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆది నేత ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో ఉచిత మందులు పంపిణీ చేసి ఎంతో మంది ప్రాణాలు కాపాడి,తన యొక్క సంస్థ అయిన మానస క్యాటరర్స్ ద్వారా ఎంతో మందికి భోజన వ్యవస్థను కల్పించి మానవత్వం చాటుకున్నందుకు గౌరవ డాక్టరేట్ పట్టాతో వారికి గౌరవించడం జరిగింది. డాక్టరేట్ పట్టా తనకు రావడం పట్ల ఎంతో ఆనందంగా ఉందని ఈ గౌరవ డాక్టరేట్ పట్టాను అందించిన ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ టీచర్స్ యూనివర్సిటీ వారికి ధన్యవాదాలు తెలిపారు.

# పలు సీసీ రోడ్లకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు శంకుస్థాపన

శేరిలింగంపల్లి,ఏప్రిల్ 26 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి డివిజన్ లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రూ. 2 కోట్ల 31 లక్షల అంచనా వ్యయంతో శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన..పాపిరెడ్డి నగర్, పాపిరెడ్డి నగర్ సబ్స్టేషన్ రోడ్డు, రాజీవ్ గృహకల్ప, మస్జీద్ బండలలో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన గౌరవ పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికపూడి గాంధీ, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...శేరిలింగంపల్లి డివిజన్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్ళేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని కాంగ్రెస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికి దీక్షుచిగా మారిందన్నారు. అనంతరం మస్జీద్బండలో ఎమ్మెల్యే తో కలిసి పాదయాత్ర నిర్వహించి ప్రజలతో మాట్లాడి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బస్తీల్లో, కాలనీల్లో విస్తృతంగా పాదయాత్రలు చేపడుతున్నట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, పాపిరెడ్డినగర్ అధ్యక్షులు బద్దం కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేష్వర్లు, వార్డ్ మెంబర్ రాంబాబు, సీనియర్ నాయకులు లింగరెడ్డి, బస్వయ్య, కోదండరాం, పద్మారావు, రమేష్, వేణుగోపాల్ రెడ్డి, రమణయ్య, ప్రభాకర్ రెడ్డి, శేఖర్, సుధాకర్ రెడ్డి, రవీందర్, మల్లేష్ యాదవ్, మల్లేష్ గౌడ్, మేడ్చల్ రాము, శశాంక్, కుటుంబరావు, పవన్, శాంతరావు, రవి, నయీమ్, చిన్న, దానయ్య, రాజు, కుమార్, మహిళా నాయకురాళ్లు కుమారి, సుధారాణి, లక్ష్మి, రోజరాణి, జయ, గౌసియా, ఫాతిమ, జయమ్మ, లక్ష్మి, వెంకటమ్మ, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.